


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.


# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 46 • పేజీలు : 8 • శనివారం 16 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


## ఇస్రోకు మద్దతు ఏదీ?

- ఇస్రోకు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే..?



**న్యూఢిల్లీ, నవంబరు 15 :** చంద్రయాన్, మంగళ్‌యాన్‌లతో సామాన్యులను సైతం సైన్స్ వైపు ఆకర్షించిన భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు ఆర్థిక మద్దతు అంతంత మాత్రంగానే ఉంది. 2014-2024 మిగతా 7లో

## రైతులను ఆదుకుంటాం

- సోయాబీన్‌కు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తాం
- ఉల్లికి సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ
- మహా రైతులతో వీడియో కాల్‌లో రాహుల్ గాంధీ



7లో

## పతంజలికి యజమాని నేను కాదు..

- ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదే
- రామ్‌దేవ్ బాబా కీలక ప్రకటన



**న్యూఢిల్లీ, నవంబరు 15 :** పతంజలి యాజమాన్యానికి సంబంధించి యోగా గురువు బాబా రామ్‌దేవ్ పెద్ద విషయం చెప్పారు. లక్షల కోట్ల రూపాయల ఆస్తులకు తాను గానీ, ఆచార్య బాలకృష్ణకు గానీ యజమాని కాదని బాబా రామ్‌దేవ్ స్పష్టం చేశారు. హరిద్వార్‌లోని మిగతా 7లో

## గత పాలనలో ఎక్కువే విధ్వంసం

- చట్టానికి పదును పెడుతున్నాం - సోషల్ మీడియా ద్వారా సైకోలను తయారు చేశారు.. - వివిధ కార్పొరేషన్ల ద్వారా వారికి జీతాలు - ఇలాంటివాళ్లు రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదు - సొంత పార్టీ నేతలపైనా కఠినంగా వ్యవహరిస్తాం - ఆడ బిడ్డల జోలికొస్తే ఉక్కుపాదంతో అణిచివేస్తాం - సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి, నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** జగన్‌పై మరోసారి విరుచుకుపడ్డారు సీఎం చంద్ర బాబు. గడిచిన ఐదేళ్ల సోషల్ మీడియా ద్వారా సైకోలను తయారు చేశారని మండిపడ్డారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా వారిని జీతాలు చెల్లించారన్నారు. చివరకు కన్నతల్లిపై మిగతా 7లో





## ఆదివాసీల సంస్కృతిని కాపాడాలి

ఆదివాసీల కష్టాలను తీర్చాలి : ప్రధాని నరేంద్ర మోదీ

- ఆదివాసీ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం
- గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే
- పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత మర్మదే
- బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి
- బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ
- ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి..
- ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు
- ఏళ్ల తరబడి నిర్లక్ష్యానికి గురైన గిరిజన సంఘం
- రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమే

**పట్నా,నవంబరు 15 :** దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ మిగతా 7లో




- కార్తీక పౌర్ణమి సందర్భంగా విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గ ఆలయంలో కోటి దీపోత్సవం..
- కోటి దీపోత్సవానికి పోటెత్తిన భక్తులు

## మహారాష్ట్ర ఎన్నికలు..



- నాందేడ్ తదితర ప్రాంతాల్లో పవన్ ప్రచారం
- మొత్తం మూడు బహిరంగసభల్లో పాల్గొననున్న పవన్

7లో

## కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

- అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించినట్టు సమాచారం
- అమరావతికి ప్రపంచబ్యాంకు ఇస్తున్న రూ.15వేల కోట్ల రుణంపై చర్చ



**న్యూఢిల్లీ, నవంబరు 15 :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. శుక్రవారం సాయంత్రం విజయవాడ నుంచి ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు.రాజధాని అమరావతికి ప్రపంచబ్యాంకు, ఏడీబీ ఇస్తున్న రూ.15వేల కోట్ల రుణం తదితర అంశాలపై ఆర్థిక మంత్రితో చంద్రబాబు మిగతా 7లో

## రాజధాని అమరావతిలో భూ కేటాయింపులు..

- అమరావతిలో భూ కేటాయింపులపై కేబినెట్ సబ్ కమిటీ భేటీ



**అమరావతి,నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** రాజధాని అమరావతిలో భూ కేటాయింపులపై సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. రాజధానిలో పలు మిగతా 7లో

## నేటి నుంచి టెండర్లకు ఆహ్వానం

- 30వ తేదీతో ముగించనున్న టెండర్ల ప్రక్రియ
- అమరావతి తాగునీటి కోసం రూ.14.17 కోట్లు
- శనివారం నుంచి టెండర్లు దాఖలుచేసుకునే అవకాశం : ప్రభుత్వం

**అమరావతి,నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** రాజధాని అమరావతిలో తాగునీటి సరఫరా కోసం రూ.14.17 కోట్ల రూపాయలతో మిగతా 7లో

## డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం..




- రాజధాని ఢిల్లీలో 55వ జీఎస్టీ కౌన్సిల్ భేటీ
- 2025-26 బడ్జెట్‌పై చర్చించే అవకాశం..
- హాజరుకానున్న రాష్ట్రాల ఆర్థిక మంత్రులు..

**న్యూఢిల్లీ,నవంబరు 15 :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశం డిసెంబర్ 21న జరగనుంది. దేశ రాజధాని ఢిల్లీలో ఈ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో 2025-26 బడ్జెట్‌పై చర్చించనున్నారు. ఈ సమావేశానికి అన్ని మిగతా 7లో



## అయ్యప్ప భక్తులకు శుభవార్త

- తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలకు 8 ప్రత్యేక రైళ్లు..
- గుడ్‌న్యూస్ చెప్పిన దక్షిణ మధ్య రైల్వే
- భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసుకోండి : దక్షిణ మధ్య రైల్వే

**అమరావతి, నవంబరు 15 (ఆంధ్రప్రత్రిక):** శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త చెప్పింది. శబరిమల మిగతా 7లో

## ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి



- భక్తుల రాకతో పలు ఆలయాలు కిటకిట - వేకువ జాము నుంచే భక్తులు నదీ స్నానాలు - దీపాలు వెలగించి మొక్కులు తీర్చుకున్న మహిళలు

**అమరావతి,నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** కార్తీక పౌర్ణమి పర్వదినంతో ప్రముఖ ఆలయాలకు, నదీ తీరాలకు భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుంచే భక్తులు ఆలయాలకు పోటెత్తారు.సముద్ర, మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# మూలభాష మిగిలేనా?

సంస్కృతం భరత జాతి సంపద. భారత జాతీయ భాషగా ప్రకటించండంటూ న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి రావడమే విషాదం. ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఆ మధ్య ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. దీనిని అప్పుడే సుప్రీం కోర్టు కొట్టేసింది. "దీనికి రాజ్యాంగ సవరణ అవసరం. ఇది పాలసీలకు సంబంధించిన విషయం. దీనిని మేం మార్చలేం. దీనిపై చర్చించడానికి సరియైన వేదిక పార్లమెంట్" అనిసుప్రీం ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. హిందీతో పాటు సంస్కృతాన్ని కూడాజాతీయ భాషగా పేర్కొనాలని గుజరాత్ మాజీ అదనపు సెక్రటరీకెజి వంజార పిల్ వేశారు. సంస్కృత ఉచ్చారణలో జీవశక్తి ఉంటుందని, మెదడు చురుక్కుగా పనిచేయడానికి ఉపయోగపడుతుందని, లయబద్ధమైన ఉచ్చారణ వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నది ఆయన వాదన. సంస్కృతాన్ని జాతీయ భాషగా చేయడం వల్ల హిందీ, ఇంగ్లిష్ భాషలకు వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన భావం. వంజార ఆలోచనలు, ఆశయం అభినందనీయం. లోక్ సభ చర్చలు, ప్రతి చర్చల్లోని రాజకీయ కోణాలు ఎలా ఉన్నా, మనదైన గొప్ప భాషకలకాలం మన్నడానికి ప్రతి ఒక్కరూ సహకరించడమే సహేతుకం. అవసరార్ధం, బతుకు తెరువు కోసం ఇంగ్లిష్ భాష అత్యవసరమైననేటి కాలంలో, స్థానిక భాషల ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. బ్రిటిష్ పాలనలోలార్డ్ మెకాలే రుద్దిన విద్యా విధానం వల్ల మనం చాలా నష్టపోయాం. వాటిల్లో మన భాషలుకూడా ఉన్నాయి. 'త్రిభాషా సూత్రం' చాలా కాలం చాలా రాష్ట్రాల్లో బాగానే అమలయ్యింది. తమిళనాడు వంటి కొన్ని చోట్ల హిందీ విషయంలోతీవ్ర వ్యతిరేకత వచ్చింది. భాషాభిమనం ఆహ్వానించ తగినదే. దురాభిమానమే కొంపలు ముంచుతుంది. ఈ తీరు వల్లఆ యా రాష్ట్రాల్లో జీవించే అన్యభాషీయులకు పెద్ద అన్యాయం జరుగుతోంది. మాతృభాష /స్థానిక భాష, దేశంలో ఎక్కువమంది మాట్లాడే హిందీ, ప్రపంచభాషగా చెలామణి అవుతున్న ఇంగ్లిష్... ఇలా మూడు భాషలుచదవడం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని భాషా శాస్త్రవేత్తలు కూడా అనేకమార్లు చెప్పారు. అందులో నిజముందని నమ్మవచ్చు. కొన్ని విద్యాలయాలలో ఇంగ్లిష్ తో పాటు కొన్ని విదేశీ భాషలు కూడా అందుబాటులో ఉన్నాయి. బహుభాషలు నేర్చుకోవడం తప్పేమీ కాదు. పైగా ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అదే సమయంలో, మనదైన సర్వ విజ్ఞానమంతా నిక్షిప్తమై ఉన్న సంస్కృతాన్ని కూడా తప్పకుండా చదవాలి. అత్యంత ప్రాచీనమైన మన భాషను కాపాడుకోవడంతో పాటుమన ప్రాచీన జ్ఞాన సంపద మళ్ళీ మనకు దగ్గరవుతుంది. మనదేశంలో సంస్కృతం చదివేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. మార్కుల స్కోరింగ్ నెపంతో కొందరు విద్యార్థులు మాతృభాషను వీడి సంస్కృతం వైపు మొగ్గు చూపిస్తున్నారు. ఇది కేవలం మార్కుల మీద ప్రేమ తప్ప భాషాభిమానం కాదు. ఈ ఆలోచనా విధానంవిద్యా విధానాల లోని లోపాల వల్ల మాత్రమే వచ్చింది. ఇంగ్లిష్ భాషను నేర్చుకోవడం వల్ల ఎన్నో పుస్తకాలు చదవగలుగుతున్నాం, అర్థం చేసుకోగలుగుతున్నాం, పది దేశాలు తిరిగి నెట్టుకు రాగలుగుతున్నాం. అదే స్ఫూర్తి సంస్కృత భాషను అధ్యయనం చేయడంలోనూ చూపిస్తే? గొప్ప జ్ఞానం అబ్బిజీవశక్తి ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతుందని పెద్దలు చెప్పిన మాటలు సత్యవాక్కులు. దేశంలోని వివిధ విద్యాలయాల లోని కోర్సుల్లో ఉండే సంస్కృతం విషయంలో పరీక్షలు రాసే సమయంలో ఎక్కువ మంది ఎక్కువ శాతం సంస్కృతం కంటే ఇంగ్లిష్ లేదా మాతృభాష / స్థానిక భాషలను ఎంచుకుంటున్నారు. 'దేవనాగరి' లిపిని ఎంచుకుంటేనే సంస్కృత భాషా పరంగా సంపూర్ణమైన న్యాయం జరుగుతుంది, ప్రయోజనం సిద్ధిస్తుందని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఈ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తున్నారు కానీ ఆచరణలో అది జరగడం లేదు. దీనిపై కేంద్రంతో పాటు ,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిబద్ధతతో దృష్టి సారించాలి. మన జ్ఞానమంతా వేదాల్లోనే ఉందని కదా మన పెద్దలు చెప్పారు. మన శాస్త్రాలన్నీ మొన్నటి వరకూ సంస్కృతంలో ఉన్నాయని కదా వారి వాదన. మన దేశాన్ని దురాక్రమించిన అనేక దేశస్తులుమన సంపదతో పాటుమన వేద సర్వస్వాన్నిపట్టుకెళ్ళిపోయి, మనవారితోనేఆ విశేషాలు తెలుసుకొని వారి భాషల్లోకి అనువదించుకున్నారనే వేదనామయమైన వాదనలు మనకు తరచూ వినపడుతూ ఉంటాయి. మన శాస్త్రాలు చదివి, రహస్యాలు తెలుసుకొని తిరిగి మనకే వాటిని అమ్మే దుస్థితులు వచ్చాయన్నది సంప్రదాయవాదుల వేదన. ఇటువంటి దుస్థితిలోనూ మన దేశంలో ఇప్పటికీ సంస్కృతం మాట్లాడేవారు ఉండి ఉండడంమన అదృష్టం. కర్ణాటకలోని మత్తూరు అనే గ్రామంలో అందరూ పూర్తిగా సంస్కృతంలోనే మాట్లాడుతారు. అది వారికి వాడుక భాష, వ్యావహారిక భాషగా ఉండడంగొప్ప విశేషం. ఈ ఊరును ఆదర్శంగా తీసుకొనే ప్రయత్నంలో కొందరు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు. మన దేశ నాగరికత విలసిల్లిన గత చారిత్రక వైభవంలో సంస్కృతం స్థానం శిఖరాయమానం. గ్రీకు, ల్యాటిన్, జర్మన్, ఫ్రెంచ్ మొదలైన భాషలుఇంకా విలసిల్లుతున్నాయి. వాటిల్లోని అనేక పదాలకు -సంస్కృత పదాలకు ఎంతో సారూప్యత ఉందని గమనించవచ్చు. భారతీయ భాషలతో పాటు అనేక ప్రపంచ భాషలకు కూడా సంస్కృతమే మూలమనే వాదన కూడా ఉంది. ఈ అంశంపై ఇంకా విస్తృతంగా అధ్యయనం జరగాల్సి వుంది. శబ్దశక్తి అపారంగా కలిగి, శ్రావ్యతలో తలమానికంగా నిలిచి, గొప్ప చారిత్రక నేపథ్యం కలిగి వున్న సంస్కృతం ఇంకా ఎన్నో రెట్లు ప్రచారంలోకి రావాలి. వాడుక పెరగాలి. మన వికాసానికి దోహదకారిగా నిలుపుకోవాలి. అమరభాషను మరవకుండా అధ్యయనం పెంచుకుంటూ ముందుకు సాగడం వివేక శోభితం, విజ్ఞాన భరితం. ప్రభుత్వాలు, ప్రజలు కలిసి సాగితేనే సర్వ సంకల్పాలు నెరవేరుతాయి.



# ఘట్టమనేని కృష్ణ

ఘట్టమనేని కృష్ణ (1943 మే 31 - 2022 నవంబరు 15) తెలుగు సినిమా నటుడు, దర్శకుడు, నిర్మాత. కృష్ణ 1970లు, 80ల్లో తెలుగు సినిమా హీరోగా ప్రజాదరణ సాధించి, సూపర్ స్టార్‌గా ప్రఖ్యాతి పొందాడు. ఆయన పూర్తిపేరు ఘట్టమనేని శివరామకృష్ణమూర్తి. 1964కు ముందు పలు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు చేసిన కృష్ణకు 1964-65లో హీరోగా నటించిన తొలి సినిమా తేనెమనసులు, మూడవ సినిమా గూఢచారి 116 పరిశ్రమలో నిలదొక్కుకునేందుకు ఉపకరించాయి. ఆపైన నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన కెరీర్‌లో 340 పైచిలుకు సినిమాల్లో ప్రధాన పాత్రలో నటించాడు. 1970లో నిర్మాణ సంస్థను ప్రారంభించి పద్మాలయా సంస్థ ద్వారా పలు విజయవంతమైన చలన చిత్రాలు తీశాడు. 1983లో ప్రభుత్వ సహకారంతో స్వంత స్టూడియో పద్మాలయా స్టూడియోను హైదరాబాద్‌లో నెలకొల్పాడు. దర్శకుడిగానూ 16 సినిమాలు తీశాడు. ఘట్టమనేని కృష్ణ జననం: 1943 మే 31, గుంటూరు జిల్లా, తెనాలి మండలములోని బుర్రిపాలెం. మరణం: 2022 నవంబరు 15 (వయసు 79)కృష్ణ నటించిన పలు సినిమాలు తెలుగులో కొత్త సాంకేతికతలు, జానర్‌లు పరిచయం చేశాయి. తెలుగులో తొలి జేమ్స్‌బాండ్ సినిమా (గూఢచారి 116), తొలి కౌబాయ్ సినిమా (మోసగాళ్ళకు మోసగాడు), తొలి ఫుల్‌స్కోప్ సినిమా (అల్లూరి సీతారామరాజు), తొలి 70 ఎంఎం సినిమా (సింహాసనం) వంటివి కృష్ణ నటించిన సినిమాలే. వీటితో పాటుగా పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, పాడిపంటలు, ఈనాడు, అగ్నిపర్వతం వంటి సూపర్ హిట్ సినిమాలు ఉన్నాయి. ప్రధానంగా 1976-1985 మధ్యకాలంలో కృష్ణ కెరీర్ అత్యున్నత దశకు అందుకుంది. 1964 నుంచి 1995 వరకు కృష్ణ సగటున పదేళ్ళకు వంద సినిమాలు, అంటే ఏడాదికి 10 సినిమాల చొప్పున 300 సినిమాలు పూర్తిచేశాడు. ఇందుకోసం మూడు షిఫ్టులు చొప్పున వేగంగా సినిమాలు పూర్తిచేసేవాడు. తాను బి.ఎ. చదువుతున్న రోజుల్లో ఏలూరులో అక్కినేని నాగేశ్వరరావుకు జరిగిన సన్మానం, దొరికిన ప్రజాదరణ చూసి సినిమా రంగంలోకి రావాలని నిర్ణయించుకున్న కృష్ణ అత్యంత వేగంగా తాను ఆశించిన ప్రజాదరణ సాధించాడు. కృష్ణకు రికార్డు స్థాయిలో 2500 అభిమాన సంఘాలు ఉండేవి. అతను అత్యున్నత దశలో ఉండగా ఒక సినిమా శతదినోత్సవానికి ఆంధ్రప్రదేశ్ నుంచి మద్రాసుకు 30 వేల మంది అభిమానులు స్వచ్ఛందంగా 400 బస్సుల్లో తరలివచ్చారు. కృష్ణకు అల్లూరి సీతారామరాజు చిత్రానికి ఉత్తమ నటునిగా నంది పురస్కారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించింది. అతనికి ఫిల్మ్‌ఫేర్ సౌత్ జీవిత సాఫల్య పురస్కారం (1997), ఎన్టీఆర్ జాతీయ పురస్కారం (2003), ఆంధ్ర విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (2008), పద్మభూషణ్ పురస్కారం (2009) లభించాయి. 1984 నుంచి కాంగ్రెస్ సమర్థకుడిగా వ్యవహరించిన కృష్ణ ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ సినిమాలు చేశాడు. 1989లో ఏలూరు నియోజకవర్గం నుంచి లోకసభ సభ్యునిగా గెలుపొందాడు. కృష్ణ కుటుంబం నుంచి కుమారులు మహేష్ బాబు, రమేష్ బాబు, కుమార్తె మంజుల, చిన్న అల్లుడు సుధీర్ బాబు సినిమా రంగంలోకి వచ్చారు. తోటి నటి అయిన విజయ నిర్మలను 1969లో ప్రేమించి రెండవ పెళ్ళి చేసుకున్నాడు. కుమారుడు మహేష్ బాబు పలు విజయాలు అందుకుని ప్రేక్షకుల నుంచి సూపర్ స్టార్ అన్న తండ్రి బిరుదు పొందాడు. విజయ నిర్మల అత్యధిక చిత్రాలు దర్శకత్వం వహించిన మహిళా దర్శకులిగా నిలిచింది. 2010 దశకంలో కృష్ణ నటన నుంచి, రాజకీయాల నుంచి విరమించుకుని విశ్రాంతి తీసుకుంటున్నాడు.

**బాల్యం, విద్యాభ్యాసం**

కృష్ణ 1943 మే 31న గుంటూరు జిల్లా, తెనాలి మండలములో తెనాలి పట్టణానికి 4 కిలోమీటర్ల దూరంలోని బుర్రిపాలెం గ్రామస్తులైన ఘట్టమనేని నాగరత్నమ్మ, వీరరాఘవయ్య చౌదరి దంపతుల పెద్ద కొడుకుగా జన్మించాడు. అతనిది రైతు కుటుంబం. తల్లిదండ్రులు పెట్టిన పేరు శివరామకృష్ణమూర్తి కాగా, సినిమాల్లోకి వచ్చినప్పుడు ఆదుర్తి సుబ్బారావు ఈ పేరును కృష్ణగా కుదించాడు. చిన్నతనం నుంచి అతనికి ఎన్.టి.రామారావు అభిమాన నటుడు.

**వ్యక్తిగత జీవితం**

కృష్ణకు హీరోగా తొలి సినిమా తేనె మనసులు ప్రారంభమయ్యేనాటికే ఇందిరతో వివాహం అయింది. 1965 అక్టోబర్ 13 నాటికి పెద్ద కొడుకు రమేష్ బాబు పుట్టాడు. కృష్ణ, ఇందిరలకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కొడుకు రమేష్ బాబు హీరోగా కొన్ని సినిమాల్లో పనిచేసి, ప్రస్తుతం సినిమా నిర్మాణం చేస్తున్నాడు. చిన్న కొడుకు మహేష్ బాబు తెలుగు సినిమా రంగంలో ప్రముఖ నటునిగా స్థిరపడ్డాడు. కృష్ణ కుటుంబం నుంచి కుమార్తె మంజుల నటన, నిర్మాణం, దర్శకత్వం చేస్తుంది. 1967లో బాపు-రమణలు దర్శకత్వం వహించిన సాక్షి సినిమాలో కృష్ణ కథానాయకుడిగా, విజయ నిర్మల కథానాయకిగా నటించింది. తర్వాత సర్కార్ ఎక్స్‌ప్రెస్ సినిమాలో హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సమయంలో కృష్ణ విజయనిర్మలను ప్రేమిస్తున్నానని పెళ్ళిచేసుకుంటానని చెప్పాడు. పరస్పర అంగీకారంతో మరో రెండేళ్ళకు 1969లో తిరుపతిలో పెళ్ళిచేసుకున్నారు. అప్పటికే వివాహితులైన కృష్ణకు, విజయ నిర్మలకూ ఇది రెండవ పెళ్ళి. తోటి నటిగానూ, దర్శకురాలి గానూ విజయనిర్మల సినీ రంగంలో రాణించింది. వీటిలో పలు సినిమాల్లో కృష్ణ కథానాయకుడిగా చేశాడు. రెండవ పెళ్ళి కృష్ణ మొదటి భార్య పిల్లలు, విజయనిర్మల కుమారుడు నరేష్‌లపై ప్రభావం చూపింది. సామాజికంగా వారిని హేళన చేయడం వంటి అంశాలు తర్వాత కాలంలో గుర్తుచేసుకున్నారు. సినిమాల్లో కృష్ణ 90వ దశకం వరకూ విపరీతమైన బిజీ ఉండేది. కొన్ని సంవత్సరాల పాటు మూడు షిఫ్టులు పనిచేసేవాడు. ఉదయం, మధ్యాహ్నం మాత్రమే కాక మూడవ షిఫ్ట్ రాత్రి పది గంటల నుంచి తెల్లవారుజాము 2 గంటల వరకు ఉండేది. చివరికి నిద్రపోతున్న సమయంలో కాస్ట్యూమ్స్ వేసుకుని పడుకుంటే నిద్రిస్తున్న సన్నివేశాలు చిత్రీకరించుకున్న సందర్భాలు ఉన్నాయి.

సినీ ప్రస్థానం

**తొలి అవకాశాలు, విజయం (1964-1967)**

కృష్ణ కెరీర్‌ని మలుపుతిప్పిన గూఢచారి 1161964లో ప్రముఖ దర్శక నిర్మాత ఆదుర్తి సుబ్బారావు అందరూ కొత్తవాళ్ళతో తాను తీస్తున్న తేనె మనసులు కోసం కొత్త నటులు కావాలని ఇచ్చిన పత్రికా ప్రకటనకు స్పందించి కృష్ణ తెనాలి నుంచి తన ఫోటోలు పంపించాడు. పలు వడపోతల తర్వాత మద్రాసు పిలిపించి కృష్ణకు స్క్రీన్ టెస్ట్ చేసి ఆదుర్తి కృష్ణను ఇద్దరు కథానాయకుల్లో ఒకడిగా ఎంపికచేశాడుసంభాషణలు చెప్పడం, డ్యాన్స్ చేయడం వంటి పలు అంశాల్లో శిక్షణనిచ్చారు. దీనితో పాటు తర్వాత ఆదుర్తి తీయబోయే మరో సినిమాలో కూడా నటించేలా కాంట్రాక్టు కుదుర్చుకున్నారు. కొత్త నటులుగా కృష్ణ, రామ్మోహన్, సుకన్య, సంధ్యారాణి నటించిన తేనె మనసులు సినిమాకి కలర్‌లో చిత్రీకరించిన తొలి తెలుగు సాంఘిక చిత్రంగా కూడా ప్రత్యేకత ఉంది. ఈ సినిమా సాగుతుండగానే రషెస్ చూసిన పంపిణీదారులు కృష్ణ నటన బాగాలేదని తొలగించెయ్యమని ఒత్తిడి తెచ్చినా ఆదుర్తి సుబ్బారావు తన నిర్ణయం మార్చుకోలేదు. 1965 మార్చి 31న విడుదలై విజయం సాధించింది. ఆరు నెలల తర్వాత ఆదుర్తి సుబ్బారావు ప్రారంభించిన కన్నెమనసులు సినిమాలో ముందస్తు ఒప్పందం ప్రకారం తేనె మనసులోని హీరో హీరోయిన్లతో పాటు కృష్ణ నటించాడు.

**తారాపథంలోకి (1968-1975)**

మోసగాళ్ళకు మోసగాడు: తొలి తెలుగు కౌబాయ్ సినిమా. స్వంత ఇమేజ్, స్టార్‌డమ్ సాధించేందుకు స్థాపించిన నిర్మాణ సంస్థ పద్మాలయా రెండవ చిత్రంగా విడుదలై కృష్ణకు స్టార్‌డం సాధించిపెట్టిన సినిమా. 1968లో కృష్ణ నటించిన 10 సినిమాలు విడుదలయ్యాయి. 1969లో రికార్డు స్థాయిలో 19 సినిమాలు విడుదలయ్యాయి. 1970లో 16 సినిమాలు, 1971 లో 11 సినిమాలు, 1972లో 18 సినిమాలు, 1973లో 15 సినిమాలు, 1974లో 13 సినిమాలు, 1975లో 8 సినిమాలు విడుదలయ్యాయి. ఈ దశలో కృష్ణ రోజుకు మూడు షిఫ్టుల చొప్పున విరామం ఎరుగక సినిమాలు చేయడం ప్రారంభించాడు. సినిమా అవకాశాల మీద అవకాశాలు వస్తున్నా, విజయవంతం అవుతున్నా అప్పటివరకు నటునిగానే ఉన్నానని భావించిన కృష్ణ తనకు స్టార్‌డం తెచ్చిపెట్టే సినిమాలు తీయాలని ఆశించి 1970లో తన స్వంత నిర్మాణ సంస్థ పద్మాల యా పిక్చర్స్ ప్రారంభించాడు. హాలీవుడ్‌లో ప్రఖ్యాతి చెందిన కౌబాయ్ జానర్‌ను తెలుగులోకి తీసుకువస్తూ కృష్ణ స్వంత నిర్మాణంలో తీసిన మోసగాళ్ళకు మోసగాడు, ప్రముఖ బ్రిటీష్ వ్యతిరేక విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు జీవితం ఆధారంగా తీసిన అల్లూరి సీతారామరాజు సినిమాలు కృష్ణ కెరీర్‌కు మరింత సాయపడ్డాయి. భారీ బడ్జెట్‌లో తీసిన ఈ సినిమాలు నిర్మాణ దశలో ఉండగా పలు అవాంతరాలు ఎదుర య్యాయి. అల్లూరి సీతారామరాజు జీవితాన్ని "విప్లవజ్యోతి అల్లూరి సీతారామరాజు" పేరిట సినిమాగా తీస్తానని 1957 లోనే ప్రకటించి, తర్వాత స్క్రిప్టును పక్కన పెట్టి ఎన్.టి. రామారావు తీయకుండా తాత్సారం చేస్తూండడంతో కృష్ణ నిర్మించాడు. ఎన్.టి. రామారావు కృష్ణను ఆ సబ్జెక్టు ప్రజాదరణ పొందలేదని, తీయవద్దని వారించినా వినలేదు. అయితే ఆ అంశంపై వారిద్దరి నడుమ అభిప్రాయ భేదాలు తలెత్తాయి. పౌరాణికాల్లో నందమూరి తారక రామారావు, సాంఘికాల్లో అక్కినేని నాగేశ్వరరావు, జానపదాల్లో కాంతారావు అప్పటికే సుస్థిరమైన స్థానాన్ని సంపాదించుకుని ఉన్న స్థితిలో సినిమాల్లో అడుగుపెట్టిన కృష్ణ 1975 నాటికల్లా అగ్ర కథానాయకునిగా స్థానాన్ని సంపాదించుకున్నాడు. ఈ దశలో అగ్రతారలైన ఎన్టీఆర్ (స్త్రీ జన్మ, నిలువు దోపిడీ, దేవుడు చేసిన మనుషులు, విచిత్ర కుటుంబం), నాగేశ్వరరావు (అక్కా చెల్లెలు, మంచి కుటుంబం)లు సహా పలువురు తోటి హీరోలతో అనేక మల్టీస్టారర్ సినిమాలు చేశాడు. కృష్ణ యాక్షన్ సినిమాల ద్వారా అగ్రపథాన్ని చేరుకుంటున్నా సమాంతరంగా ఉండమ్మా బొట్టు పెడతా, పండంటి కాపురం, గాజుల కిష్టయ్య, దేవుడు చేసిన మనుషులు, మాయదారి మల్లిగాడు లాంటి కుటుంబ కథా చిత్రాలు కూడా చేశాడు. మోసగాళ్ళకు మోసగాడు ఘన విజయం సాధించడంతో పలువురు కౌబాయ్ సినిమాల నిర్మాణం చేపట్టారు. వాటిలో అధిక శాతం సినిమాల్లో హీరోగా కృష్ణే నటించాడు. కృష్ణ 100వ చిత్రమైన అల్లూరి సీతారా మరాజు 1974లో విడుదలైంది. హీరోగా తొలి సినిమా విడు దలైన 9 సంవత్సరాలకల్లా కృష్ణ వంద సినిమాలు పూర్తిచేసుకున్నాడు.

**మరిన్ని విజయాల్లోకి (1976-1989)**

కృష్ణ అర్జునుడిగా నటించిన కురుక్షేత్రం సినిమా 1977 సంక్రాంతికి విడుదలైంది. మహాభారత కథాంశంతోనే వచ్చిన ఎన్టీఆర్ దానవీరశూర కర్ణ సినిమాతో పోటీపడి సంక్రాంతికి విడుదలై ఫ్లాప్ అయింది. అల్లూరి సీతారామరాజు సినిమా అత్యంత విజయవంతమయ్యాకా 1974, 1975లో కృష్ణ చేసిన పలు సినిమాలు ఫ్లాపయ్యాయి. దాంతో తాను అంతకుముందు కమిట్ అయిన సినిమాలు పూర్తయ్యాకా మరెవ్వరూ సినిమాలు తీయడానికి ముందుకురాలేదు. కృష్ణ కెరీర్ ఒక్కసారిగా స్తబ్దుగా అయిపోయిన దశలో తన స్వంత నిర్మాణ సంస్థలో పాడిపంటలు సినిమా తీసి 1976 సంక్రాంతికి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అప్పటివరకూ ప్రధానంగా ఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు మధ్యనే ప్రధానంగా నడిచిన సంక్రాంతి సినిమాల పోటీలోకి కృష్ణ 1976లో పాడిపంటలు సినిమాతో దిగాడు. 1976 సంక్రాంతికి రామారావు వేములవాడ భీమకవి, శోభన్ బాబు పిచ్చిమారాజు సినిమాలతో పోటీగా పాడిపంటలు విడుదలై సంక్రాంతి సినిమాగా విజయాన్ని దక్కించుకుంది. తర్వాత ఇంద్రధనుస్సు (1978), భలే కృష్ణుడు (1980), ఊరికి మొనగాడు (1981), బంగారు భూమి (1982), బెజవాడ బెబ్బులి (1983), ఇద్దరు దొంగలు (1984), అగ్నిపర్వతం (1985), తండ్రీ కొడుకుల ఛాలెంజ్ (1987), కలియుగ కృష్ణుడు (1988), రాజకీయ చదరంగం (1989) సినిమాలను సంక్రాంతి పోటీలో విడుదల చేశాడు. కృష్ణ స్వీయ నిర్మాణ దర్శకత్వంలో నటించిన సింహాసనం సినిమా ఘన విజయం సాధించింది. భారీ ఎత్తున నిర్మించిన ఈ జానపద చిత్రం తెలుగులో తొలి సినిమా స్కోప్ సినిమా. 1978-1985 మధ్యకాలం కృష్ణ కెరీర్‌లో ఉచ్ఛదశ నడిచింది. ఈ దశలో కూడా అత్యంత వేగంగా సినిమాలు పూర్తిచేశాడు. 1977 నుంచి పదేళ్ళ లెక్క వేసుకున్నా హీరోగా మరో 117 సినిమాల్లో నటించాడు. 1977 నుంచి 1989 మధ్య కాలంలో యాక్షన్ చిత్రాల దర్శకత్వంలో పెద్ద పేరు పొందిన కె.ఎస్.ఆర్.దాస్ కాంబినేషన్‌లోనే 20 సినిమాల్లో నటించాడు. ఆ కాలంలోనే మరో 20 పైచిలుకు సినిమాలు తన భార్య విజయనిర్మల దర్శకత్వంలో చేశాడు. యాక్షన్ హీరోగా తనకున్న ఇమేజిని కొనసాగిస్తూనే కుటుంబ కథా చిత్రాల్లోనూ నటించాడు. సీనియర్ నటుడు అక్కినేని నాగేశ్వరరావు (హేమాహేమీలు, గురు శిష్యులు) తోటి హీరోలు శోభన్‌బాబు (కృష్ణార్జునులు, ఇద్దరు దొంగలు), కృష్ణంరాజు (మనుషులు చేసిన దొంగలు, అడవి సింహాలు, విశ్వనాథ నాయకుడు) అప్పుడప్పుడే ఎదుగుతున్న రజినీకాంత్ (అన్నదమ్ముల సవాల్, రామ్ రాబర్ట్ రహీమ్), మోహన్ బాబు (ముగ్గురూ ముగ్గురే) వంటి వారందరితోనూ అనేక మల్టీస్టారర్ సినిమాలు చేయడం కొనసాగించాడు. ఎన్టీ రామారావుతో అప్పటికే విభేదాలు ఏర్పడ్డా ఇద్దరూ వాటిని పక్కన పెట్టి కృష్ణ-రామారావు మల్టీస్టారర్ కాంబినేషన్‌లో వయ్యారి భామలు వగలమారి భర్తలు సినిమాలో నటించారు. కటకటాల రుద్రయ్య (1978), ఖైదీ (1983) వంటి పలు సినిమాలు అసలు కృష్ణ నటించాల్సి వచ్చినా వివిధ కారణాల వల్ల వదులుకున్నాడు. కృష్ణంరాజు కెరీర్‌ను కటకటాల రుద్రయ్య, చిరంజీవి కెరీర్‌ను ఖైదీ మలుపు తిప్పే స్థాయి విజయాలు అయ్యాయి. 1982లో భవనం వెంకట్రామ్ ప్రభుత్వం హైదరాబాద్‌లో పద్మాలయా సంస్థకు స్టూడియో నిర్మించుకోవడానికి జూబ్లీహిల్స్‌లో 10 ఎకరాల స్థలాన్ని ఇచ్చింది. 1983 నవంబరు 21న ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చేతుల మీదుగా పద్మాలయా స్టూడియోస్ ప్రారంభం కావడంతో కృష్ణ స్టూడియో యజమాని అయ్యాడు. 1982లో తెలుగుదేశం పార్టీ పెట్టి ఎన్టీ రామారావు ఏడాదిలోపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కావడం, రాజీవ్ గాంధీ సహకారంతో కాంగ్రెస్‌తో అనుబంధం ఏర్పడడంతో కృష్ణ ఈ దశలో రాజకీయ నేపథ్యంలో రాజకీయ నేపథ్యంలోని పలు సినిమాల్లో నటించాడు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధి, నా పిలుపే ప్రభంజనం, సాహసమే నా ఊపిరి వంటి సినిమాలతో పాటుగా, మలయాళంలో విజయవంతమైన సినిమాను తెలుగు రాజకీయ వాతావరణానికి అనుగుణంగా అడాప్ట్ చేసిన ఈనాడు సినిమా సరిగ్గా 1982లో ఎన్నికలకు ముందు విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈనాడు సినిమాతో కృష్ణ 200 సినిమాల మైలురాయిని చేరుకున్నాడు. సింహాసనం సినిమాను స్వంత బ్యానర్‌లో తొలిసారి తానే దర్శకత్వం చేపట్టి భారీ బడ్జెట్‌తో తెరకెక్కించాడు. పెద్ద సెట్‌లతో సినిమాను సాంకేతికంగా ఉన్నతంగా తీశాడు. విడుదలైన మొదటి వారంలోనే రూ.కోటి 51 లక్షలకు పైగా వసూళ్ళు సాధించి సంచలనం సృష్టించింది. విశాఖపట్టణం చిత్రాలయ థియేటర్‌లో వంద రోజులు, విజయవాడ రాజ్ థియేటర్‌లో 53 రోజులు వరుసగా ఒక్కరోజు కూడా విడువకుండా హౌస్ ఫుల్ అయి మరో రికార్డు సృష్టించింది. సింహాసనం సినిమా ద్విభాషా చిత్రం, సింఘా సన్‌గా హిందీలో తానే నిర్మాణ, దర్శకత్వ బాధ్యతలు చేపట్టి జీతేంద్ర కథానాయకుడిగా విడుదల చేశాడు. అయితే ఇది ఫ్లాప్‌గా మిగిలింది. ఈ దశలో సింహాసనం, అగ్నిపర్వతం, వజ్రాయుధం, ఊరికి మొనగాడు, ఈనాడు వంటి సినిమాలు ఘన విజయం సాధించాయి. ఇవి కాక మరెన్నో సినిమాలు కమర్షియల్ విజయాన్ని సాధించి కృష్ణ సినీ జీవితంలో ఈ దశను అత్యున్నత స్థాయిగా నిలిపాయి.

సేనాధిపత్యం రమేష్

# ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు వేదిక..శ్రీబాగ్ ఒడంబడిక







రాయలసీమ ప్రయోజనాల పరిరక్షణకు 1937 నవంబర్ 16 వతేదీ జరిగిన శ్రీ బాగ్ ఒడంబడిక నివురు గప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఎనిమిది దశాబ్దాలు దాటినా, మానని గాయంలాగా ఇప్పటికీ కెలుకుతోంది. గత కొన్ని ఏళ్లుగా నవంబర్ మాసం వస్తే రాయలసీమలో అలజడి రేగుతోంది. ఈ ఏడు సైతం సీమలో ఎవరికి వారు పలు ప్రజా సంఘాలు నవంబర్ 16 వతేదీ శ్రీ బాగ్ ఒడంబడిక అమలు చేయాలని డిమాండ్ చేసేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధానంగా విద్యార్థులు యువత పలు పట్టణాల్లో ప్రచారంలో భాగంగా పోస్టర్లు కర పత్రాలు ఉపయోగిస్తున్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుపై కోస్తా ఆంధ్ర, రాయలసీమ నాయకుల మధ్య ఏర్పడిన అపోహలను, విభేదాలను తొలగించే ఉద్దేశంతోఉమ్మడి మద్రాసులో 1937లో నవంబరు 16న ఎనిమిది మంది సభ్యుల సమక్షంలో జరిగిన ఒప్పందమే శ్రీబాగ్ ఒడంబడిక. దీనినే పెద్ద మనుషుల ఒప్పందం అని కూడా అంటారు. దీని ముఖ్య ఉద్దేశం రాయలసీమ అభివృద్ధి, ప్రయోజనాలు. మద్రాసులో కాశీనాథుని నాగేశ్వరరావుగారి శ్రీబాగ్ మహలు లో 1937 నవంబరు 19న సమావేశమై (సర్కారాంధ్ర, రాయలసీమ) సామరస్య సాధనగా పెద్ద మనుషుల ఒప్పందం ( శ్రీబాగ్ ఒడంబడిక ) సాధించారు. ఆస్థల గౌరవార్థం ఆ ఒడంబడికను శ్రీబాగ్ ఒడంబడికగా పిలవడం జరిగింది. ఈ ఒప్పందం వీరిమధ్య సదవగాహనను పెంపొందించి, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసింది. ప్రత్యేకాంధ్ర ఉద్యమంలో కోస్తా, రాయలసీమ నాయకుల మధ్య విభేదాలు ఉండేవి. 1926లో ఏర్పాటైన ఆంధ్ర విశ్వ విద్యాలయమును ఎక్కడ ఏర్పాటు చెయ్యాలనే విషయంతో ఈ విభేదాలు మొదలయ్యాయి. అప్పటి మద్రాసు ముఖ్యమంత్రి డా. సుబ్బారాయన్ తీసుకున్న నిర్ణయాలు ఇందుకు ఇతోధికంగా తోడ్పడ్డాయి. ఆ తరువాత, 1913నుండి, 1935 వరకు జరుగుతూ వచ్చిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో, ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలోను ఇవి బయటపడుతూ ఉండేవి. 1917లో నెల్లూరులో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశాలలో ప్రత్యేకాంధ్ర తీర్మానాన్ని ఓడించ డానికి రాయలసీమ, నెల్లూరు ప్రతినిధులు తీవ్రంగా ప్రయత్నించారు. 1924లో విజయవాడలో జరిగిన ఆంధ్ర కాంగ్రెసు కమిటీ ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీచేసిన రాయలసీమకు చెందిన నాయకుడు, గాడిచర్ల హరిసర్వోత్తమ రావును ఆంధ్ర నాయకులు ఓడించారు. ఆనాటి రాయలసీమ రాజకీయ నాయ కత్వంలో తమిళుల ప్రాబల్యం అధికంగా ఉండటం, వారు సహజంగానే ప్రత్యేకాంధ్రకు వ్యతిరేకంగా ఉండటం ఈ విభేదాలకు ఒక ప్రధాన కారణం. కేశవ పిళ్ళై, ఏకాంబర అయ్యర్ వీరిలో ప్రముఖులు. 1934 లో రాయలసీమ పరిరక్షణ పేరుతో జస్టిస్ సి. యల్. నరసింహా రెడ్డి కె. సుబ్రహ్మణ్యం చొరవతో రాయలసీమ మహాసభ ఏర్పాటు చేశారు. 1934 జనవరిలో మద్రాసులో తొలి సభ జరిగింది. కడపకు చెందిన నెమలి పట్టాభిరామా రావు సభకు అధ్యక్షత వహించగా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సెంట్ మెంట్ ను వ్యతిరేకించే తమిళ కాంగ్రెస్ నేత యస్. సత్య మూర్తి సభను ప్రారంభించారు. తిరిగి 1935 సెప్టెంబర్ లో రెండవ సభ కడపలో జరిగింది. 1937 లో జరిగిన ఎన్నికల్లో జస్టిస్ నరసింహా రెడ్డి సుబ్రహ్మణ్యం ఓడి పోయారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందినది. 1937 ఎన్నికల తర్వాత ఆంధ్ర ప్రాంత కాంగ్రెసు అధ్యక్షులుగా భోగ రాజు పట్టాభి సీతారామయ్య ఎన్నికైనారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర ఉద్యమం తీవ్రతరం చేశారు. అయితే రాయలసీమ ప్రాంత నేతల సహకారం లేనిదే ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం సాధించడం సాధ్యం కాదని కోస్తా కాంగ్రెస్ నేతలు గుర్తించారు. 1937 అక్టోబర్ లో విజయవాడలో ఆంధ్ర మహాసభ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు జరిగాయి. ఈ ఉత్సవాలకు రాయలసీమకు చెందిన కడప కోటి రెడ్డి అధ్యక్షత వహించగా హాలాహర్వి సీతారామ రెడ్డి ప్రారంభించారు. ఇరువురు కూడా రాయల సీమ నుండి శాసనసభ్యులుగా వున్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు సహకరించాలంటే రాయలసీమ ప్రయోజనాలకు రక్షణ ఇవ్వ వలసినదిగా ఇద్దరూ కోరారు. ఈ మహాసభలో జరిగిన చర్చలు పరస్పరం భావాలు ఇచ్చి పుచ్చుకున్నందున శ్రీ బాగ్ ఒడంబడిక కుదరడానికి పునాది రాయి పడింది. నాయకులు విభేదాలను తొలగించుకోవాలన్న నిశ్చయానికి వచ్చారు. మంత్రివర్గం ఏర్పాటు, నీటిపారుదల, రాజధాని మొదలైన విషయాలలో రాయలసీమకు రక్షణలు అవసరమన్న భావనను రాయలసీమ నాయకులు వ్యక్తపరచగా, ఈ విషయాలను పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించారు. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, హాలహర్వి సీతారామరెడ్డి, కడప కోటిరెడ్డి, కొండా వెంకట ప్పయ్య, టి. ఎన్.రామకృష్ణారెడ్డి, మహబూబ్ ఆలీ బేగ్, దేశిరాజు హనుమంత రావు, కల్లూరు సుబ్బారావు, దేశపాండ్య సుబ్బారావు, వరదాచారి, పప్పూరి రామాచారి, సుబ్బరామి రెడ్డి, ముళ్ళపూడి పల్లంరాజు తదితర సంఘ సభ్యులంతా 1937 నవంబర్ 16న మద్రాసులో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు నివాసమైన శ్రీబాగ్ లో సమావేశమై, ఒక ఒప్పందానికి వచ్చారు. ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఆ ఇంటి పేరుమీదనే ఈ చారిత్రాత్మక ఒప్పందానికి శ్రీబాగ్ ఒడంబడిక అని పేరు వచ్చింది. రాష్ట్ర రాజధాని మద్రాసుగానీ, రాయలసీమలో ఏదో ఒక పట్టణం అయివుండాలి. శాసనసభలో రాయలసీమకు సరియైన ప్రాతినిధ్యము ఉండాలి. సరి సమాన సంఖ్యలో మంత్రులుండాలి. ఆర్థిక వెనుక బాటు తనం మూలాన వెంటనే తుంగభద్ర, హగరి ప్రాజక్టులు చేపట్టాలి. రాష్ట్ర ఆదాయాన్ని సమానంగా పంచాలి. ఆంధ్ర యూనివర్సిటీ రెండు కేంద్రాలు ఏర్పాటు చేయడం. ఒకటి వైజాగ్ లో రెండవది అనంతపురంలో నెలకొల్పడం. రాయలసీమతో పాటు నెల్లూరు జిల్లాలో వ్యవసాయ రంగంలో ఆర్థికాభివృద్ధి కోస్తా ప్రాంతంతో సమానంగా సాధించేందుకు తుంగభద్ర కృష్ణ, పెన్నా నదులపై నిర్మించే పెద్ద ప్రాజెక్టుల ప్రయోజ నాలు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. చట్ట సభల్లో రిజర్వేషన్ స్థానాలు మినహా జనరల్ స్థానాలు జిల్లా స్థాయిలో సమానంగా వుండాలి. రాజధాని హైకోర్టు వేర్వేరు ప్రాంతాల్లో వుండాలి. ముందు ఛాయిస్ రాయలసీమకు ఇవ్వాలి. సదరు తీర్మానాలు సభలో ప్రవేశ పెట్టడం, ఏకగ్రీవంగా ఆమోదంపొందడం జరిగింది.

రామ కిష్టయ్య సంగన భట్ల

# పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు అన్ని ఏర్పాట్లు కల్పించాం

## మంత్రి రవీంద్ర





**మచిలీపట్నం, నవంబర్ 15 (ఆంధ్రప్రత్రిక):** పవిత్రమైన కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్ లో పుణ్య స్నానాలు చేసే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర గనులు భూగర్భ వన రులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర మంత్రి మచిలీపట్నం మండలంలోని మంగినపూడి బీచ్ లో సముద్రునికి పూజలు, కర్పూర హారతి నిర్వహించి స్నానమాచరించారు. దారి పొడవునా భక్తులను ప్రేమాను రాగాలతో పలకరించారు. ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి సముద్ర స్నానాలు ఆచరిస్తారు అన్నా. ప్రతి సంవత్సరం మచిలీపట్నం మంగినపూడి బీచ్ లో కార్తీక పౌర్ణమి సందర్భంగా లక్షలాదిమంది భక్తులు స్నానమాచరి స్తుంటారన్నారు. వారి సౌకర్యం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు చేశామ న్నారు. నగరంలో పాండురంగ స్వామి ఉత్సవాలు ఘనం గా జరుగుతున్నాయని రాత్రంతా అక్కడ భక్తులు జాగరణ చేసి సముద్రానికి వచ్చి స్నానమాచరిస్తుంటారన్నారు. రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహ దారులన్నీ విద్యుత్ దీపా లు, బారికేడింగ్ ఏర్పాట్లు చే శా మన్నారు. రెవిన్యూ,పోలీసు సిబ్బంది 500 మంది కి పైగా పౌర్ణమి నాడు రద్దీ నియంత్రణ చేస్తున్నారని, ఎక్కడ కూడా అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేశామ న్నా రు. పాండురంగ దర్శనానికి, సముద్ర స్నానాలకు వచ్చే భక్తులకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి ఆర్ గంగాధర్ రావు, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ,గత 5 రోజులు నుండి రెవెన్యూ, పోలీసు, పారిశుధ్య సిబ్బంది బీచ్ ప్రాంతంలో భక్తులకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. భక్తులకు పులిహోర ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే దాదాపు 1000 లీటర్లకు పైగా పాలను చిన్నపిల్లలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఎవరూ కూడా తప్పిపోకుండా ఉండటానికి వారి చేతికి టాగింగ్ ఏర్పాట్లు చేశామ న్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రివర్యులు జిల్లా ఎస్పీతో కలిసి ఫాల్కన్ వాహ నంలో డ్రోన్ ద్వారా తీసిన చిత్రాలు మానిటర్లో పరిశీలించారు. తదుపరి ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరంలో చిన్న పిల్లల చేతికి ట్యాగులు వేసి పాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట జిల్లా పోలీసు అధికారి ఆర్. గంగాధర్ రావు, డిఎస్పి అబ్దుల్ సుభాని మెరైన్ ఎస్ఐ జగదీష్ చంద్రబోస్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ పలువురు రెవెన్యూ, పోలీసు సిబ్బంది, తదితర అధికారులు అనధికారులు, గజ ఈతగాళ్లు పాల్గొన్నారు.

# ప్రజల శ్రేయస్సే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### పశ్చిమ శాసనసభ్యులు సుజనాచౌదరి



**విజయవాడ పశ్చిమ, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక) :** ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పశ్చిమ శాసనసభ్యు లు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) అన్నారు. 52వ డివిజ న్ కొత్తపేట లోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ మెట్లు, సైడ్ కాలువ లకు రూ 19 లక్షలతో చేపట్టనున్న నిర్మాణం 53 వ డివిజన్ పరిధిలో సుబ్బరామయ్య వీధి నుండి హిందూ హైస్కూల్ వరకు రూ 62 లక్షలతో చేపట్టనున్న తారు రోడ్ల నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుజనా మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో లోపాలు తలెత్తకుండా చూడాలని అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరు నెలల కూటమిపాలనలో అహర్నిశలు, శ్రమిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తూ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామన్నారు. కార్పొరేటర్ ఉమ్మడి చంటి మాట్లాడుతూ సుజనా చౌదరి పార్టీలకతీతంగా పనిచేస్తూ మౌలిక సదుపా యాలను మెరుగుపరుస్తూ పశ్చిమ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలి పారు. అధికారులు జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, ఏఈ రామకృష్ణ, ఇయి వెంకటేశ్వరరెడ్డి, కూటమి నేతలు బొమ్మసాని సుబ్బారావు ,అడ్డూరి శ్రీరా మ్, ఎంఎస్ బేగ్, అమ్మిశెట్టి వాసు, కొప్పిరెడ్డి ఎస్ ఎన్ మూర్తి, మహాదేవు అప్పాజీ రావు, మరుపిళ్ల రాజేష్, బుల్లా విజయ్ కుమార్, గుడివాడ నరేం ద్ర రాఘవ, ఆర్షద్, మైలవరపు దుర్గారావు, అత్తులూరి పెదబాబు, మైల వరపు కృష్ణ, బోగవల్లి శ్రీధర్, తిరుపతి అనూష, పైలా సురేష్, తిరు పతి సురేష్, ఈగల సాంబ, కనకరావు, వివిధ డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

# శ్రీ శోభనాచలునికి విశేష అర్చన



**ఆగిరిపల్లి, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** లక్ష్మి నరసింహ స్వామి వార్ల బ్రహ్మోత్సవ మరియు కృత్తిక దీపోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం ఆలయ కార్య నిర్వహణ అధికారి సిహెచ్ సాయి ఆధ్వర్యంలో వైఖాసన విద్యాభూషణ, ఆగమచార్య వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు పర్యవేక్షణ లో,ఆర్ష విద్యాభూషణ ఆగమవాచస్పతి వేదాంతం రాజగోపాల చక్రవర్తి వార్ల యాగ్నిక నిర్వహణలో ఆలయ ప్రధాన అర్చక స్వాములు వేదాంతం శేషుబాబు, జి. రామ అనంతకృష్ణ, వేదాంతము లీలా మనోహర ప్రసాద (తళిహస్వామి) లు స్వామివారికి విశేష అర్చన,అవ బృదోత్సవం, చక్రస్నా నం, మహా పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పము, తీర్థప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఉభయదాతలుగా నూజివీడు కు చెందిన ఇనుగంటి వెంకటరాజ సుధాకరరావు దంపతులు వ్యవహరించగా, సాయ ంత్రం స్వామి వార్లకు విశేష అర్చన, కృత్తిక దీపోత్సవం, మౌనబలి, ధ్వజావ రోహణం కార్యక్రమాలకు ఆగిరిపల్లి కి చెందిన యండూరు నరసింహమూర్తి (సుబ్రహ్మణ్యం) వారి కుమారులు వ్యవహరించారు.

# నార్నె నితిన్, నయన్ సారిక జంటగా నటించిన ఆయ్..

### ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో!




**అమరావతి, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** వారం వారం సరికొత్త సిని మాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ ఆదివారం మరో కొత్త సినిమాతో మీ ముందుకు రాబోతోంది. టాలీవుడ్ యంగ్ హీరో నార్నె నితిన్ ప్రధాన పాత్రలో నటించిన ఆయ్ సినిమాని ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించేందుకు సిద్ధమైంది. థియేటర్లో సూపర్హిట్గా నిలిచిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందకు వచ్చేస్తోంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ ఆయ్ నవంబర్ 17, ఆదివారం మధ్యా హ్నం 3 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే!ఈ సినిమా కథ గోదావరి నదిలోని పసలపుడిలంక నేపథ్యంలో సాగుతుంది. కార్తీక్(నార్నే నితిన్), సుబ్బు(కసిరెడ్డి రాజ్కుమార్), హరి( అంకిత్ కొయ్య) చిన్నపటినుంచు మంచి స్నేహితులు. వర్క్ ఫ్రమ్ హోం కోసం ఊరికి వచ్చిన కార్తీక్ పల్లవి(నయని సారిక) అనే అమ్మాయిని ప్రేమిస్తాడు. ఆమె కూడా అతడిని ఇష్ట పడుతుంది. అదే అమ్మాయిని సుబ్బు కూడా ప్రేమిస్తాడు. మరి పల్లవి ఎవరిని ప్రేమిస్తుంది..? వారికి ఎదురైన అడ్డంకులను ఎలా పరిష్కరిం చారు? అనేది తెలియాలంటే జీ తెలుగులో ఈ ఆదివారం ప్రసారమయ్యే ఆయ్ సినిమా చూడాల్సిందే. అంజి కె మణిపుత్ర దర్శకత్వంలో రూపొందిన ఆయ్ సినిమా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్గా రిలీజై ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. ఆకట్టుకునే లవ్ ట్రాక్తో పాటు కడుపుబ్బా నవ్వించే కామెడీ పంచులతో ఆద్యంతం అలరించి సూపర్ హిట్గా నిలిచింది. ఆసక్తికరమైన కథాంశం, ఊహించని ట్విస్ట్ లతో ప్రేక్షకులను మెప్పించిన ఆయ్ సినిమాని ఈ ఆదివారం జీ తెలుగు వేదికగా మీరూ తప్పకుండా చూడండి.

# పాతశివాలయంలో శ్రీసరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనం

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 15, (ఆంధ్ర పత్రిక) :** స్థానిక వన్టౌన్ లోని శ్రీ భ్రమ రాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, (పాత శివాల యం) లో శుక్రవారం కార్తీక మాసం నక్త దీక్ష మహోత్సవం సందర్భం గా 14వ రోజు శ్రీ భ్రమరాంబ అమ్మవారు శ్రీసరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శన మిచ్చారు. అనంతరం త్రిశతి ఖడ్గ మాల, సహస్ర నా మార్చన మరియు శ్రీ మల్లేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకా దశ రుద్రాభిషేకం, మహాలింగార్చన, ఆలయ ప్రదక్షిణలు, పంచ హార తులు అనంతరం చతుర్వేద స్వస్తి, ఆశీర్వచనం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు జరిగాయి. అలాగే



శ్రీ అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో మాలధారణ నిర్వహించిన అనంతరం దీక్షాపరులకు అన్నదాన కార్యక్ర మము నిర్వహించడం జరిగినది. ఆలయ కార్యనిర్వహణాధికారి నటరాజ న్ షణ్ముగం, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొమ్ము మధు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు రాంపిళ్ళ వాసు, వేలాది శాంతి, నాగోతి విజయ నిర్మల, ముఖ్య అర్చకులు రాచకొ ండ సుమంత్ శర్మ, అర్చకులు కె. మురళీధరన్ నంబూద్రి, రాచకొండ నాగరాజు శర్మ, అభిషేక పండిత్ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ , ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరిగాయి.

# ఏడవ రోజుకు చేరిన రైతు సంఘం రిలే నిరాహార దీక్ష...



**బంటుమిల్లి, నవంబర్15 (ఆంధ్రప్రత్రిక):** రైతు సంఘం,అఖిలపక్ష రైతు సం ఘం ఆధ్వర్యంలో 7 రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు. ఈరోజు కూడా బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వా వరిసాగు కు ప్రభుత్వం ఈ ప్రాంతం లో ఉన్నటువంటి అధిక ఉప్పు శాతం ప్రభావానికి, తొంబై శాతం అపరాలు పంట పండని పరిస్థితి లో , వరి సాగుకు నీరు ఇవ్వాలని బంటు మిల్లి సెంటర్లో రిలే నిరాహారదీక్ష కొనసాగింది. ఈ దీక్షలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు, లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్దనరావు, కైలా రాము,నజి అహ్మద్ ఖాన్ పుప్పాల రంగారావు , తోట లక్మణ, నాగిశెట్టి శేఖర్,గౌరిశెట్టి వెంకన్న, సుంకర వెంకన్న, గౌరి శెట్టి ప్రసాద్ , సుంకర గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి లోకానికి నైతిక విలువలు అందించడం చాలా గొప్ప బాధ్యత



**ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు నైతిక విలువల ప్రభుత్వ సలహాదారు, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు -ప్రభుత్వ ప్రతినిధిగా చాగంటిని మర్యాదపూర్వకంగా కలిసిన సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు**

**విజయవాడ , నవంబర్ 15, (ఆంధ్రపత్రిక) :** విద్యార్థుల నైతిక విలువల ప్రభుత్వ సలహాదారుగా రాష్ట్ర ప్రభుత్వం నియమించినందుకు చాలా ఆనందంగా ఉందని, విద్యాశాఖతో భాగస్వామ్యం అవుతూ, విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు నేర్పించే గొప్ప బాధ్యత ఎంతో శ్రేష్ఠమై నది బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నట్లు సమగ్ర శిక్షా రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావుకు గారికి కేబినెట్ ర్యాంక్తో పోస్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నామినేటెడ్ పదవుల్ని భర్తీ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడలోని చాగంటి కోటే శ్వరరావు నివాసానికి సమగ్ర శిక్షా ఎస్పీడీ బి.శ్రీనివాసరావు ు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతినిధిగా వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు అభినం దనలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ సందర్భంగా తన పదవీకాలంలో విద్యార్థిలో కానికి సత్ప్ర వర్తన, నడవడిక, నైతిక విలువలతో నేర్పే కర్తవ్యాన్ని తనకు అప్పగి ంచినందుకు ప్రభు త్వానికి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు కృతజ్ఞ తలు తెలిపారు. తర్వలో విద్యాశాఖా మాత్యులునారా లోకేష్ ని కలుస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఎస్పీడీ తో పాటు కాకినాడ ఆర్జేడీ జి.నాగమణి పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేషన్ మరియు బిషప్ ఆర్డినేషన్ సెర్మనీ కార్యక్రమం



**విజయవాడ, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక) :** ఆల్ ట్రూత్ బైబిల్ దిలాజి కల్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ నగర్ ప్రముఖ హెూటల్లో( హెూటల్ ఎస్ఆర్పి గ్రాండ్ ) నందు గ్రాడ్యుయేషన్ మరియు బిషప్ ఆర్డినేషన్ సెర్మనీ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్ర మంలో రాష్ట్రంలోని పలు ప్రముఖ దైవ సేవకులు విచ్చేశారు... అనేక సంవత్సరాలుగా విలువైన సమయాన్ని దేవుని సేవకే కేటాయించి, పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రముఖ వ్యక్తిగా గుర్తించబడ్డ కలపాల రవి కుమార్ 'బిషప్' గా ఆర్డినేషన్ ఇవ్వడం జరిగింది , కలపా ల రవికుమార్ జీసస్ జాయ్ మినిస్ట్రీ ఫౌండర్ గా రాష్ట్రంలో అనేక చోట్ల దేవుని వాక్య పరిచారకులుగా పేరుందిన వ్యక్తి వారి సేవలను గుర్తిస్తూ ఆల్ ట్రూత్ బైబిల్ తీరాజికల్ యూనివర్సిటీ ఆర్చ్ బిషప్ వెలుపల అబ్రహం చే బిరు దు మరియు సర్టిఫికెట్ ప్రధానం చేస్తూ సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్లోని పలుచోట్ల నుంచి దైవ సేవకులు విచ్చేసి ప్రార్థన నిర్వహించారు.

# కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ జరిపిన ఆర్డీవో కె.మాధురి

### విద్యార్థినీలకు పంపిణీ చేసే అరటి పండ్లను పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆర్డీవో



**ఎ.కొండూరు నవంబర్ 15(ఆంధ్రప్రత్రిక):** ఎ.కొండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తిరువూరు రెవిన్యూ డివిజనల్ అధికారి(ఆర్డీవో) కుమారి కె.మాధురి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయంలో పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థినీలను అడిగి తెలుసుకున్నారు. మెనూప్రకారం ఆహారం అందించపోవుట, నాసిరకం అరటిపళ్ళను పరిశీలించి నాణ్యత ప్రమాణాలతో కూడిన పండ్లను అందించాలన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవుట, డోర్లకుగడియలు కూడా సరిగా లేవని ఆగ్రహం వ్యక్తం చేసారు. విద్యార్థినీలకు అందుతున్న సదుపాయాలు గురించి అడిగితెలుసుకొని పలుసూచనలు చేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా ఎంతో అవసరం అన్నారు. విద్యార్థినీలు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించాల న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి ఆశయ్య , ఆర్ ఐ దివ్య ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్ వీఆర్వో జి. రవి పాల్గొన్నారు.

# అనుహాస్పిటల్లో షుగరుకు ఆధునిక చికిత్సలు

### డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజీ విడుదల



**విజయవాడ , నవంబర్ 15, (ఆంధ్రపత్రిక) :** ఆధునిక చికిత్సలు అందిం చడంలో అగ్రగామిగా ఉన్న అను హాస్పిటల్ నందు డయాబెటిక్ రివర్సల్ ట్రీట్మెంట్ ద్వారా ఇప్పుడు షుగరు పూర్తి స్థాయిలో కంట్రోల్ చేయడం సులువని హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ డయాబెటాలజిస్ట్ డా. కె. శ్రీదేవి అన్నారు. గురువారం నాడు స్థానిక సూర్యారావుపేట లోని అను హాస్పిటల్ నందు జరిగిన విలేఖరుల సమావేశంలో డా. కె. శ్రీదేవి మాట్లాడుతూ షుగరు వ్యాధికి చికిత్స కన్నా అవగాహనా ముఖ్యమని అవగాహన లేక ఎంతోమంది ప్రాణాలమీదకు తెచ్చుకుంటారనీ, చక్కటి డైట్, నడక, విశ్రాంతితో కూడిన జీవనం షుగరు కంట్రోల్ కు ఎంతగానో ఉపయోగపడతాయని, మితిమీరిన ఆహారం, శారీరక శ్రమ లేకపోవటం వల్ల చాలామంది ఉబకాయులుగా మారుతున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. ఇటువంటి పేషంట్స్ కొరకు సరియైన రివర్సల్ ట్రీట్మెంట్ ను ఇవ్వడం ద్వారా మధుమేహాన్ని కంట్రోల్ చేయవచ్చునని అభిప్రాయపడ్డారు. సూర్యారావుపేట అను హాస్పిటల్ నందు, ఎనికేపాడు అను న్యూరో కార్డియాక్ సెంటర్ నందు గాని, అను మై బేబీ నందు గాని రిజిస్ట్రే షన్స్ పొందిన వారికీ మొదటి మూడు రోజులు ఉచిత కన్సల్టేషన్, అన్ని రకాల టెస్టులపై 20% రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజి ను రూ. 1499 /- లకు అందజేయనున్నట్లు డా. కె. శ్రీదేవి తెలిపారు. ఈ ప్యాకేజీలో ఎదీూ1ఎ, =ఖీ, పాదాల పరీక్షలు, ఎండో క్రైనాలజిస్ట్, ఫిజిషియన్ మరియు డయాబెటాలజిస్ట్ కన్సల్టేషన్ సౌకర్యం లభించునని తెలిపారు. ఈ కార్యక్రమం లో డయాబెటిక్ ఫుట్ స్క్రీనింగ్ ప్యాకేజి కరపత్రాన్ని విడుదల చేసారు. విలేఖరుల సమావేశంలో డా. ఎస్. కిరణ్ కుమార్, డా. రిజ్వాన్, డా. రవికిరణ్, డా. భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# హృదయం ఆకారంలో అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ డ్యూయల్ లేయర్ జెల్లీ

**విజయవాడ, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక) :** అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ పర్ఫెట్టి వాన్ మెల్లీ సంస్థ నుండి దిగ్గజపు బ్రాండ్ అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ, భారతదేశపు మొదటి హృదయం ఆకారపు, డ్యూయల్ లేయర్ జెల్లీని పరిచ యం చేసింది. అందుబాటులో ఉండే విధంగా కేవలం రూ.2కి లభించే ఈ జెల్లీ.. మృదువైన ఫోమీ పొర, జెల్లీ పొరతో మృదువైన, నమిలే అనుభవానికి దారితీస్తుంది. రుచికరమైన స్ట్రాబెర్రీ రుచి, వినూత్నమైన డ్యూయల్ లేయర్ ఆకృతితో, అల్పిన్ లిబే జస్ట్ జెల్లీ హార్ట్ ప్రీమియం ఆఫరింగ్ ను సరసమైన ధరలలో పొందడానికి అన్వేషిస్తున్న వినియోగదారులను ఆకర్షించడానికి సిద్ధంగా ఉంది.



## దళితవాడకు తాగు నీరు పునరుద్ధరణ



**మునగపాక, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక):** మండలంలో మూలపేట గ్రామంలో ఎస్.సి కాలనీలో గల చేతి పంపు గత కొన్ని రోజులుగా పనిచేయలేదు. కాలనీవాసులు సర్పంచ్ బీశెట్టి గంగ అప్పల నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి, సంబంధిత మెకానిక్ ని తీసుకువచ్చి పాడైపోయిన పంపును మొత్తం తీయించి, కొత్త చేతిపంపును ఏర్పాటు చేయించడం జరిగింది. వెంటనే స్పందించి కొత్త చేతిపంపును ఏర్పాటు చేసినందుకు కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేయడం జరిగింది. త్రాగినీటితో పాటు పారిశుద్ధ్యం మరియు వీధి దీపాలపై పంచాయతీ పాలక వర్గం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని సర్పంచ్ బీశెట్టి గంగ అప్పల నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొల్లేటి గంగాధర్ తో పాటు వార్డు మెంబర్లు యల్లపు హైమావతి, మొల్లేటి గోవిందరావు, ఆడారి ఉదయ్, బిజెపి మండల అధ్యక్షులు యల్లపు రాజేశ్వరరావు మరియు కనిశెట్టి వరాహ నూకరాజు, బొడ్డెడ ఆదిరాజు పాల్గొన్నారు.

## 25 నుండి 108 సిబ్బంది ఎంపాలిస్ సమ్మె



**వేపాడ,నవంబర్,14(ఆంధ్రపత్రిక):** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 108 సిబ్బంది ఈనెల 25 నుండి సమ్మె చేయనున్నట్లు వేపాడ 108 వాహన సిబ్బంది గురువారం తహశీల్దార్ జె.రాములమ్మ, ఎంపీడీవో సి.హెచ్ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. 108 ఉద్యోగులను వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు.8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని,జీవో నెంబర్ 49ద్వారా ఉద్యోగులకు నేరుగా జీతాలు చెల్లించాలని తదితర సమస్యలు పరిష్కరిం చాలని కోరారు.సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని హెచ్చరిం చారు.ఈకార్యక్రమంలో పైలెట్లు ప్రకాష్, అనీల్, ఈ.ఎమ్.టి దేముడు తదితరులు పాల్గొన్నారు.

## వేపాడలో ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**వేపాడ,నవంబర్,15(ఆంధ్రపత్రిక):** మండల కేంద్రం వేపాడలో గల శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎమ్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వేపాడ శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,ఈ పుస్తకాలను ఉపయోగించుకుని విద్యార్థులు పోటీ పరీక్షలకు సంసిద్ధం కావచ్చునని ఈ అవకాశాన్ని విద్యార్థులు, నిరుద్యోగులు, వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పలువురు పాఠకులు పాల్గొన్నారు.

## పాండురంగ బీచ్‌లో ఘనంగా స్వామివారి కళ్యాణ మహొత్సవం



**మొగల్తూరు, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** మొగల్తూరు మండలం కే పి పాలెం శ్రీ పాండురంగ బీచ్ లో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి వారి ఆలయం నందు శుక్రవారం ఆలయ వ్యవస్థాపకులు అందే రంగారావు-నాగవేణి దంపతులు ఆధ్వర్యంలో శ్రీ పాండు రంగ స్వామి వారి కళ్యాణం ఆలయ వ్యవస్థాప కులు కుమారులు అందే సత్యనారాయణ, అందే వెంకటరమణ, అందే కాశి విశ్వేశ్వర రావు కుటుంబ సభ్యులు అత్యంత వైభవం గా నిర్వహించారు. విశ్వకేన పూజ పుణ్యహ వచన పాండురంగ హొమం పూర్ణహుతి వంటి కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో జరిపారు. కొత్తోట గ్రామానికి చెందిన మురళి కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో సుమారుగా 5 వేల మంది భక్తులకు కళ్యాణ మహొ త్సవం ముగింపు సందర్భముగా అన్న సంతర్పణ నిర్వహించారు. సాయ ంత్రం కార్తీక పౌర్ణమి లో సముద్రుడికి విష్ణు హారతి కార్యక్రమం లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నరసా పురం ఎడిషనల్ డిఎస్పి మురళీకృష్ణ కుటుంబ సభ్యులు స్వామి స్వామివారిని దర్శించుకుని కళ్యాణాన్ని తిలకించారు. పాండురంగ బీచ్ లో స్వామివారి కల్యాణోత్సవమునకు విచ్చేసే భక్తులకు ఏర్పాటుచేసిన ఉచిత ఆటో సర్వీసులను అధిక సంఖ్యలో భక్తులు సద్వినియోగపరచుకున్నారు.

## పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్లో క్రీడ మైదానం తయారు



**మునగపాక, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక):** మండలంలో పాటిపల్లి ఏపీ మోడల్ స్కూల్ లో సేవా వికాస్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయంతో పిల్ల లు ఆడు కొనుటకు వాలీబాల్ కోర్టు ను రెడీ చేసి గురువారం చిల్డ్రన్స్ డే సందర్భంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, స్టాఫ్, ఎస్ఎంసి చైర్మన్ బి.జోగి నాయుడు, వైస్ చైర్మన్ అరుణ, మెంబర్స్, కూటమి నాయకులు ఆడారి గోవింద్, ఆడారి భాస్కరరావు, పల్లా సన్యాసిరావు, కోయిలాడ పరుశురాం, పాలిసెట్టి జగదీష్ (మూర్తి), కోయిలాడ జగదీష్, బి.అప్పలనాయుడు, గొల్లవిల్లి త్రిమూర్తులు, గొల్లవిల్లి సత్యనారాయణ(బ్రదర్స్) పాల్గొనడం జరిగింది.

# రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయం

### రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**విశాఖపట్టణం, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** అత్యవసరంలో ఉన్న వారికి, తలసేమియా చిన్నారులకు సమయానికి రక్తాన్ని సరఫరా చేయడం, ఉచిత రక్త మార్పిడి, మందుల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపడుతున్న రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయమని, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో మహారాణిపేట ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందుతున్న సేవల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అదే భవనంలో నిర్వహిస్తున్న తలసేమియా కేంద్రాన్ని సందర్శించిన ఆయన వ్యాధితో బాధతపడుతున్న చిన్నారులను పరామర్శించి తల్లి దండ్రులతో మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా విన్నారు. వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన దాతలను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఛైర్మన్ డా. వైఎస్ శివ నాగేంద్ర రెడ్డి, రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా ఛైర్మన్ టి.ఆర్. మక్సూద్ అహ్మద్, రౌండ్ టేబుల్ ఇండియా ప్రతినిధులు, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# గిరి ప్రదక్షిణ ప్రారంభించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్యుతాపురం, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక):** యలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి మండలం, భోగాపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ ఉమా ధర్మ లింగేశ్వర స్వామి వారి గిరి ప్రదక్షిణ యాత్రను ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం ప్రారంభించారు. స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని, శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, శివనామ స్మరణతోఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ని ఆలయ కమిటీ వారు ఆహ్వానించి అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడే విధంగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. గిరి ప్రదక్షిణలో సమీప గ్రామాలు నుండి వచ్చి వందలాది భక్తులు పాల్గొన్నారు. 14కిలోమీటర్లు మేర ఈ గిరి ప్రదక్షిణ కొనసాగింది. గోకులవాడ, రామగిరి, ఉప్పవరం, ఎర్రవరం, కొండకర్ల జంక్షన్, అచ్యుతాపురంలలో శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు పులిహోర, మజ్జిగ, పండ్లు, ఫలహారాలు, తాగునీరు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, గోవాడ కిరణ్ కుమార్, ఎంపీటీసీ లాలం శ్రీను, సర్పంచ్ కూండ్రపు వెంకీ నాయుడు, కూటమి నాయకులు, భక్తులకు సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

# పంచాయతీ కార్మికుల వేతనబకాయిలు చెల్లించాలి



**కె.కోటపాడు,నవంబర్ 15(ఆంధ్రపత్రిక):** మండలంలోని పంచాయతీ కార్మికులకు 10 నెలల వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలని సి.ఐ.టి.యు. నాయకులు, కార్మికులు శుక్రవారం ఎండిఓ కార్యాలయంవద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఎ.ఒ.అప్పలరాజుకు వినతి పత్రం అందచేశారు.అనంతరం "సిటు"మండల కార్యదర్శి ఈర్లి నాయుడుబాబు మాట్లాడుతూ జీఓ ప్రకారం కనీస వేతనం రూ.10,000లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో పనిచేస్తున్న పంచాయతీల కార్మికులు, గ్రీన్ అంబా సిడర్స్, గ్రీన్ గార్డ్స్ కు పదినెలల వరకు వేతన బకాయిలు ఉన్నాయని తెలిపారు.

దీనికి తోడు నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో వారికి కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉందని చెప్పారు. మేజర్ పంచాయతీలో రూ. 6,000లు ఇస్తూ, మైనర్ పంచాయతీలైన గవర పాలెం, కె.జె.పురం, శృంగవరం, చంద్రయ్యపేటగ్రామాల్లో రూ.3,000లు మాత్రమే చెల్లిస్తున్నారన్నారని సిఐటియు జిల్లా మాజీ నాయకులు గండి నాయనబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజారోగ్యాన్ని పరిరక్షించడానికి పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న సేవలకు అనుగుణంగా జీతాలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల ప్రజా సంఘాలు కన్వీనర్ యర్రా దేవుడు మాట్లాడుతూ పంచాయతీల కార్మికులసమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూర్యదేవుడు, నాగరాజు, ముసలి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా గ్రామ సభ నిర్వహణ



**మునగపాక, నవంబర్ 15, (ఆంధ్రపత్రిక):** రెండు గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తమ పాల కమండలి పనిచేస్తుంది అని, కూటమి ప్రభుత్వంలో పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు అన్నారు. మండలంలోని తోటాడ సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ అందరినీ కలుపుకొని అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాలు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ సూచనలతో రెండు గ్రామాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపైన అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో దానిపై ప్రత్యేక దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారానికై ఇటీవల ప్రారంభించిన జల్ జీవన్ మిషన్ పనులు పూర్తి స్థాయిలో జరుగుతున్నాయని తెలిపారు. ఈప్రభుత్వంలో అధికార యంత్రాగం స్పందిస్తున్న తీరు వలన పనులు వేగంగా పుంజుకున్నాయని అన్నారు. ఉపాధి హామీ పథకం కూడా పంచాయతీ పరిధిలో విశేషంగా అమలవుతున్నదని తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సిహెచ్ శ్రీలక్ష్మి, కూటమి నేతలు చదరం భాస్కరరావు, దొడ్డి రమేష్, పొలమరశెట్టి మురళి పాల్గొన్నారు.

# అమ్మవారి ఉత్సవ విగ్రహంతో నగర సంకీర్తన



**అనకాపల్లి,నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలు కార్తీకమాసం 10వ పౌర్ణమి: శుక్రవారం సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని తో నగర సంకీర్తన అమ్మవారి నామ సంకీర్తనలతో పట్టణ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు.అమ్మవారికి మూల విరాట్ కు పంచామృత అభిషేకం, నీరాజన మంత్ర పుష్పములు నిర్వహించారు. రేజేటి రామానాచార్యులు ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అమ్మవారికి అష్టోత్తర 149కలశములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్ర హొమం అష్ట లక్ష్మి మూలమంత్రం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు కటకం లక్ష్మణరావు గురుస్వామి ఆధ్వర్యంలో ఆలయ మండపంలో అయ్యప్ప స్వామి అంబలం పూజ నిర్వించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో. ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేఘ కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకన్నకు ఘన సన్మానం

### పాల్గొన్న సిఐటియూ నేత చల్లా జగన్



**వేపాడ,నవంబర్,15(ఆంధ్రపత్రిక):** జిల్లా వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శిగా పలు సమస్యల పరిష్కారం కోసం విశేషంగా కృషి చేసిన గట్టు వెంకన్నను ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో గట్టు వెంకన్నను రాష్ట్ర సంఘ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో మండలంలోని వీఆర్ఏలు శుక్రవారం ఆయనను ఘనంగా సన్మానించారు.రాష్ట్ర సంఘం అధ్యక్షుడుగా వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం మరింతగా కృషి చేయగలరన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా నేత చల్లా జగన్ మాట్లాడుతూ మండలంలోని రామస్వామిపేట కుగ్రామంలో వీఆర్ఏగా పనిచేస్తున్న గట్టు వెంకన్నను రాష్ట్ర సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షణీయమన్నారు.సన్మాన గ్రహీత గట్టు వెంకన్న మాట్లాడుతూ వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానన్నారు.

ఈయన ఇదివరకు మండల అధ్యక్షులుగా,జిల్లా ప్రధాన కార్యదర్శిగా పదవులు చేపట్టి వీఆర్ఏల సమస్య ల కోసం నిరంతరం పోరాడిన ఘనతను మెచ్చుకొని రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన



**విశాఖపట్నం, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమమును మండల విద్యాశాఖ అధికారి బి. పైడప్ప నాయుడు ప్రారంభించారు. ఈ పుస్తక ప్రదర్శనములో నవలలు, కథలు, డిక్షనరీలు కాంపిటీటివ్ పుస్తకములు ఆధ్యాత్మిక సాహితీ పిల్లల పుస్తకంతో ఇతర అంశాలపై పుస్తకములు ఈ ప్రదర్శనలో ప్రత్యేక స్టాల్స్ తో ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పైడప్ప నాయుడు విద్యార్థులతో మంచి పుస్తకాలు చదివించారు. అలాగే ప్రతి ఒక్కరూ ఈ యొక్క పుస్తక ప్రదర్శనను వినియోగించుకోవాలని ప్రతి ఒక్క విద్యార్థి ఖాళీ సమయంలో గ్రంథాలయం కొచ్చి చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ .సి.హెచ్. వెంకట్రావు, ఇన్చార్జి డిప్యూటీ లైబ్రరియన్ పీ.వీ నూకరాజు, అసిస్టెంట్ లైబ్రేరియన్ ఎల్ ఆర్ వర్మ గ్రంథాలయ సిబ్బంది విద్యార్థులు పాఠకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశలవారీగా తరగతి గదుల సమస్య పూర్తి చేస్తాం

### అసెంబ్లీలో గంటాకు, మంత్రి నారా లోకేష్ హామీ

**విశాఖపట్నం, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** సింహాచలంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతి బా పూలే బీసీ రెసిడెన్షియల్ కాలేజీలో అసంపూర్తిగా ఉన్న డార్మెటరీ సహా ఇతర భవన నిర్మాణాలను పూర్తి చేస్తామని, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో భీమిలి నియోజకవర్గంలోని కాలేజీలు, వాటిలో మౌలిక సదుపాయాలపై గంటా అడిగిన ప్రశ్నకు లోకేష్ బదులిస్తూ "6 నెలల్లో పూర్తి చేసి మీతోనే ప్రారంభోత్సవం చేయిస్తాం" అన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు కల్పించుకుంటూ మీ తాతగారు ఎన్టీఆర్ ప్రారంభించిన విద్యాలయం అది అని గుర్తు చేశారు. తగరపువలస డిగ్రీ కాలేజీకి భవనం లేకపోవడంతో కె.జి.బి.వి. హాస్టల్ లోని నాలుగు గదుల్లో డిగ్రీ విద్యార్థులకు పాఠాలు చెబుతున్నారని, వచ్చే మార్చి నుంచి హాస్టల్ అవసరాల కోసం ఆ గదులు కూడా ఖాళీ చేయాలని డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కు కె.జి.బి.వి. అధికారులు ఆదేశాలు జారీ చేశారని లోకేష్ దృష్టికి గంటా తీసుకు వెళ్లారు. తగరపువలస డిగ్రీ కాలేజీకి వసతి సమస్య లేకుండా చూడాలని అధికారులను అదేశిస్తామని లోకేష్ తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో భవనాలు, వాటిని నిర్మించడానికి స్థలాలు, టీచింగ్ ఫ్యాకల్టీ వంటి సమస్యలను దశల వారీగా గుర్తించి పరిష్కరించాలని గంటా కోరారు.

## పైడంపేటలో రీసర్వే భూ సమస్యల పరిష్కార సభ



**కె.కోటపాడు, నవంబర్15(ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోన్న రీసర్వే భూ సమస్యల పరిష్కార గ్రామ సభలను అవసరమైన రైతులు వినియోగించు కోవాలని రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమ,అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేష్ అన్నారు. గత నెల17వ తేదీ నుంచి మండలంలో నిర్వహిస్తోన్న రీసర్వే భూసమస్యల పరిష్కార గ్రామసభల్లో భాగంగా మండలంలోని పైడంపేట గ్రామంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు గ్రామ సభను నిర్వహించారు.ఈ సభలో పాల్గొన్న మహేష్ మాట్లాడుతూ సభల్లో వచ్చిన అర్జీలను ప్రభుత్వం నిర్దేశించిన వ్యవధిలోగా సంబంధిత అధికారులు పరిష్కరిస్తారన్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు 16అర్జీలను మండల సర్వేయర్ కె.రామచంద్రమూర్తికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొంగలి రాఘవనాయుడు,విలేజ్ రెవెన్యూ అధికారిణి(విఆర్ఓ) వి.రూపాదేవి, సచివాలయం సర్వేయర్ ఐతంశెట్టి జగదీష్, మండలంలో పలువురు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి దిండి వెంకటేశ్వరరావు ఏసీ బహూకరణ

**గోకవరం, నవంబరు 15 (ఆంధ్రపత్రిక) :** టిటిడి బోర్డు మెంబర్, స్థానిక శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పిలుపుతో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి దాతల సహకారంతో మౌలిక సదుపాయాలు సమకూరుతున్నాయి. ఇందులో భాగంగా కొత్తపల్లి టిడిపి నాయకులు,రిటైర్డ్ ఓఎన్జిసి ఉద్యోగి దిండి వెంకటేశ్వరరావు శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి ఏసిని బహుకరించారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపుతో ఇలాంటి సేవా కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, హాస్పిటల్ అభివృద్ధికి నా వంతు సహకారం అందించడం నాకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎమ్మెల్యే పిలుపుతోనా తల్లిదండ్రులు అయినటివంటి స్వర్గీయ దిండి నరసింహ మూర్తి(మాస్టారు) నూకరాజమ్మ జ్ఞాపకార్థం ఈకార్యక్రమం చేపట్టామన్నారు. ఈసందర్భంగా వెంకటేశ్వరరావును అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ మంగరౌతు రామకృష్ణ, మాజీ జెడ్పిటిసి పాలూరి బోసుబాబు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు బత్తుల సత్తిబాబు, మండల ప్రధాన కార్యదర్శి నల మహారాజు, పైలా శ్రీనివాస్ రావు, కమిటీ సభ్యులు రాయవరపు శ్రీని వాసరావు, పిట్టా అరుణ్, అల్లాడ అరుణ, కొత్తపల్లి పార్టీ అధ్యక్షులు దిండి రాజు, మండల విభిన్న ప్రతిభా వంతుల అధ్యక్షులు అడబాల సింగరయ్య, మండిగ గంగాధర్, మిండి నరేంద్ర, వేముల ఎర్రబాబు, దిండి సూరిబాబు, దిండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పసలదీవి శ్రీ కనకదుర్గమ్మ ఆలయం నందు అన్న సమారాధన



**మొగల్తూరు, నవంబర్ 8 ( ఆంధ్రపత్రిక):** పసలదీవి గ్రామంలో వేంచేసి యున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయము నందు శుక్రవారం పసలదీ వి ఓనర్స్ అండ్ డ్రైవర్స్ యూనియన్, మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్య ంలో భక్తులు శ్రీ కనకదుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో కార్తీక మాసంలో భక్తులకు అన్న సమారాధన కార్యక్రమం జరిపారు. సంఘ సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు, కొట్టు సత్యనారాయణ, పులపర్తి లక్ష్మీ శ్రీను, పోలిశెట్టి సత్యనారాయణ పులపర్తి ఆదినారాయణ, పులపర్తి ఏసు లక్కు గోవిందరాజు, చల్లపు చిట్టిబాబు, మరియు గ్రామ ప్రజలు పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## కోరుకొండ సర్కిల్లో ఏలూరు రేంజ్ ఐజి తనిఖీలు

# నేరస్తులపై మరింత నిఘా – జూదాలపై ఉక్కు పాదం

**నేరస్తులు చట్టం నుండి తప్పించుకోకుండా చర్యలు**
**గోకవరంలో మొక్కు నాటి దేవిఅమ్మవారికి పూజలు**
**పెండింగ్ కేసుల దర్యాప్తులో వేగవంతం అవసరం**
**మీడియోతో ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్**





**గోకవరం / కోరుకొండ, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు రేంజ్ ఐ జి జి వి జి అశోక్ కుమార్ శుక్రవారం కోరుకొండ పోలీస్ సర్కిల్ పరిధిలో తనిఖీలు నిర్వహించారు. ముందుగా గోకవరం పోలీస్ స్టేషన్ ను, అనంతరం కోరుకొండ పోలీస్ సర్కిల్ కార్యాలయాన్ని ఏలూరు రేంజ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి వి జి అశోక్ కుమార్ తనిఖీ చేశారు. వార్షిక తనిఖీల్లో భాగంగా గోకవరం పోలీస్ స్టేషన్ కు, కోరుకొండ పోలీస్ సర్కిల్ కు వచ్చిన సందర్భంగా అశోక్ కుమార్కు స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్ ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు ఐజికి గౌరవ వందరంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్, కోరుకొండ సిఐ ఆఫీస్ రికార్డులను ఆయన పరిశీలించారు. గోకవరం పోలీస్ స్టేషన్ ఆవరణలో ఐజి మొక్క నాటారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి పర్వదినం కావడంతో గోకవరంలో దేవిచౌక్ అమ్మవారి ఆలయం దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవిచౌక్ ఆలయ కమిటీ ఐ జి అశోక్ కుమార్, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ లకు ఘనంగా స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు అనంతరం ఐ జి అశోక్ కుమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ లను ఘనంగా సత్కరించారు. ఈతనిఖీల అనంతరం ఐజి అశోక్ కుమార్ మాట్లాడుతూ, ఈప్రాంతంలో జరుగుతున్న నేరాలకు సంబంధించి స్థానిక పోలీస్ ప్రత్యేక శ్రద్ధ వహించి, నిందితులను అరెస్టు చేయాలని సీఐకు సూచించినట్లు వెల్లడించారు. గోకవరం ఏజెన్సీ ప్రాంతానికి చేర్చి ఉండటం వల్ల గంజాయి రవాణా జరుగుతుందని, గంజాయి సీజ్ చేయడమే కాకుండా అరెస్ట్ చేసిన నేరస్థులపై సకాలంలో చార్జి సీటు దాఖలు చేసి నేరం నుండి వారు తప్పించుకోకుండా ఉండే విధంగా శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈప్రాంతంలో జరిగే జూదాలపై స్పందిస్తూ, గేమ్బ్లింగ్ నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇటువంటి నేరాలపై స్థానిక పోలీసులు చర్య తీసుకోకపోతే, స్పెషల్ టీం తనిఖీలు నిర్వహించి నిందితులను అరెస్టు చేసిన పరిస్థితులు వస్తే, స్థానిక పోలీసులు పైనా చర్యలు ఉంటాయని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల వలలో ఏ ఒక్కరూ పడవద్దని సూచించారు. సొమ్ములు ఇవ్వకపోతే అరెస్ట్ చేస్తామని ఏదైనా బెదిరింపు కాల్స్ వచ్చిన, అన్నోన్ కాల్స్ నుంచి అప్రమత్తంగా ఉండాలన్నారు. అటువంటి పరిస్థితి ఎదురైతే ముందుగా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. పోలీసులు ఎవరు ఈవిధంగా ఉండరని, ఈసైబర్ నిరగాళ్లు పాల్పడే ఇటువంటి చర్యలకు ఏదైనా అనుకోని కారణాలవల్ల నష్టపోతే తక్షణమే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. తమ ఖాతా నుండి సొమ్ము కోల్పోతే నేరం జరిగిన తర్వాత మూడు గంటల లోపే సమాచారం ఇవ్వగలిగితే రికవరీ అవకాశం ఉంటుందన్నారు.పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లాల ఎస్పీలకు సూచించడం జరిగిందన్నారు. రేంజ్ పరిధిలో ఆయా ఎస్పీలు పోలీసు అధికారుల సమన్వయంతో నేరస్తులపై మరింత నిఘా ఉంటుందన్నారు. దొంగలు, ఫోక్సో నేరస్తులు, గంజాయి నేరస్తుల ఫోటోలు సేకరించి సాఫ్ట్వేర్ లో అప్లోడ్ చేస్తున్నామని తెలియజేశారు. నేరాలు జరిగిన సందర్భంలో వీరిని గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుపై ఎస్పైలకు, సీఐలకు సూచించినట్లు తెలియజేశారు. కెమెరాలు ఉండటంవల్ల నేరస్తులను ఈజీగా గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాట్లులో సంస్థల సహకారం తీసుకోవచ్చని సూచించారు. ఈ ఆరు జిల్లాలలో ప్రత్యేక సిసిఎస్ టీమ్స్ ఏర్పాటు చేసి, నేరస్తుల మూమెంట్ గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు, డి.ఎస్.పి దేవకుమార్, కోరుకొండ సీఐ వై సత్య కిషోర్, సబ్ ఇన్స్పెక్టర్లు శ్యాంసుందర్, పవన్ కుమార్, రామ్ కుమార్ పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు ముద్రగడ చరకలతో కూడిన లేఖ...

**కాకినాడ జిల్లా ఎన్నికల హామీలు అమలు చేయకుండా పక్కచూపులు చూస్తున్న అబద్ధాల చక్రవర్తి చంద్రబాబు**



**ప్రత్తిపాడు,నవంబరు 15 (ఆంధ్ర పత్రిక):** ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు పాలన ఆరునెలలు గడవకుండా ప్రజలకు ముఖం మొత్తిందని నలబైఏళ్ల అనుభవం గుంట పూలు పూస్తుంటే ఇంకా తానేదో ఏపీని ఉద్ధరించి ఊడబొడుస్తానని చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించడమేనని మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ముద్ర గడ పద్మనాభం చురకలంటించారు. ఆడలేక మద్దెలోడు అన్నట్టు తన అసమర్థతకు సోషల్ మీడియాపై పడి అరెస్టుల పర్వానికి తెగబడటం ఓర్వలేని తనంగా అభివర్ణించారు. శుక్రవారం సీఎం చంద్రబాబుకు నేరుగా లేఖ రాసి దానిని పత్రికలకు విడుదల చేశారు. అనంతరం కిర్లంపూడిలో తనను కలిసిన విలేక్లతో మాటాడుతూ కుర్చీ దక్కించుకోవాలనే ఆరాటంతో ఓటర్లకు సూపర్ 6 సిక్స్ హామీలు ఇచ్చి, పీఠం ఎక్కాక ఆ హామీల ఊసెత్తితే సొల్లు కబుర్లతో కాలక్షేపం చేయడం చంద్రబాబుకు తగదన్నా రు. ఇచ్చిన హామీలకు ఎంత ఖర్చు చేయాలో తెలిసీ కూడా అగమ్యగో చరంగా ఉందని డంబాలు పలికి ప్రజలను నిలువునా ముంచారన్నారు. ప్రజల్లో హామీల విషయం గుర్తు రాకుండా తిరుపతి లడ్డూలో కల్తీ జరిగిం దని నిరూపించుకోలేని ఆరోపణతో ప్రజల దృష్టి మళ్లించా రన్నారు. అలా మీ పక్క చూపులు రెడ్ బుక్, ఆరాచకం వైపు, సోషల్ మీడియాలో తప్పుడు పోస్టింగులంటూ ప్రజలు భయ భ్రాంతులకు గురయ్యేలా ఏపీని అయోమయంలో పడేశారన్నారు. రాష్ట్రంలో రహదారులు వేసేందుకు వాహనాల యజమానులు క్రమం తప్పకుండా మోటార్ వాహనాల పన్ను చెల్లిస్తున్నా సరే పీపీపీ పద్ధతిని ప్రవేశపెట్టి రహదారుల నిర్మాణం చేసేం దుకు అదనపు ప్రణాళికలు వేయడం ఎంతవరకూ న్యాయమని ప్రశ్నిం చారు. ఇదే పద్ధతిని మంత్రివర్గంలో సగం మంది మంత్రులకు, రాష్ట్రం లోని సగం మంది వ్యాపారులకు జిల్లాల అభివృద్ధిని అప్పజెప్పి ప్రజల తోలు (టోల్)తీసే టాక్స్ లేకుండా చేయాలని, మీ సీఎం పీఠాన్ని కూడా పీపీపీకి అప్పజెబితే మీ కీర్తి కూడా ప్రపంచ వ్యాప్తం ఔతుంద న్నారు. రాష్ట్రానికి గుండెకాయ వంటి విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో అమృ తరావు ఆత్మార్పణతో సహా 70 మంది శాసన సభ్యులు రాజీనామా చేసి దక్కించుకోగా, ప్లాంట్ కోసం స్థానిక రైతులు తమ పిల్లలకు ఉద్యోగా లొస్తాయన్న ఆశతో తక్కువ ధరకే భూముల్ని ఇచ్చారని సీఎంకు ముద్రగడ గుర్తు చేశారు. అలాంటి ఫ్యాక్టరీ ఇవాళ ప్రైవేటు పరం చేయాలని కేంద్రం కుట్ర చేస్తుంటే మీ అనుభవం ఎక్కడ తాకట్టు పడిందో ఆత్మపరిశీలన చేసుకోక పోవడం. ప్రత్యేక హోదాతో ఉద్యోగాలొస్తాయని తపించే యువ తకు మీరెలాంటి భరోసా ఇవ్వకపోవడం తీవ్రమైన తప్పిదంగా ముద్రగడ పేర్కొన్నారు. అమాయకులను జైలులో పెట్టి కొట్టించడం కాకుండా సూపర్–6 హామీల అమలు, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటు పరం కాకుండా చూడడం, ఏపీకి ప్రత్యేక హోదాకోసం మీ వంతు కృషి వంటి మూడు ప్రధాన సమస్యలకూ మీ అనుభవాన్ని జోడించి చెక్ పెట్టాలని ముద్రగడ పద్మనాభం ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

## సోషల్ మీడియా ముసుగులో వై.సి.పి. బూతు పురాణాలు

## వారికి సర్కారు నజరానాలా



**రావులపాలెం, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** సభ్యసమాజం సిగ్గుపడేలా సోషల్ మీడియా ముసుగులో తెలుగుదేశం,జనసేన నాయకులు,వారి కుటుంబ సభ్యులపై బూతు పురాణాలు పెడుతూ వైసిపి పార్టీ సోషల్ మీడియాని దుర్వినియోగం చేసిందని తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జీ,కేతరాజుపల్లి మాజీ సర్పంచ్ కాసా విజయ సాగర్ హెద్దేవా చేశారు.శుక్రవారం తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వై.సి.పి.ప్రభుత్వం,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఖజానాకు చిల్లులు పెట్టేలా లబ్ధిదారులకు అందించాల్సిన పథకాల రుణాలను బ్యాంకుల ద్వారా వైసిపి సోషల్ మీడియా సభ్యులకు అందించి ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేశారన్నారు.వసుదైక కుటుంబం అని చెప్పుకోవడానికి వీలులేని విధంగా తల్లిని, చెల్లిని సైతం దుర్భాషలాడుతూ వైసిపి కార్యకర్తలను ఉసికొలుపుతూ బూతు పురాణాలనుప్రచారంలో తెచ్చారని దుయ్యబట్టారు ఎవరిని ఎలా తిట్టాలో వైసిపి సోషల్ మీడియా ద్వారా తాడేపల్లి నుండి అప్పటి ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి సూచనల మేరకు ఈ బూతు పురాణానికి స్క్రిప్ట్ తయారవడం వైసిపి పార్టీ పరిస్థితిని తెలియజేస్తుంది. అసభ్యకర పద్ధతుల్లో సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా చేసిన, వారిని చట్టం ముందు దోషులుగా నిలబెట్టి వారిపై కేసులు నమోదు చేయడం తప్పెలా అవుతుందని వారు ప్రశ్నించారు సోషల్ మీడియా కార్యకర్తలకు అమ్మ ఒడి, వాహన మిత్ర చేనేత తదితర పథకాలు లబ్ధిదారులు ఎంపికలో గోల్మాల్ చేసి వారికి ప్రభుత్వం ధనాన్ని దోచిపెట్టడం, వలంటీర్లు ముసుగులో వైసీపీ కార్యకర్తలకు గౌరవ వేతనాలు అందించడం గత ప్రభుత్వం ప్రజాధనాన్ని ఏవిధంగా దుర్వినియోగం చేసిందో కళ్ళకు కనపడుతోందన్నారు.పార్టీ కార్యకర్తలకు ప్రజాధనాన్ని దోచిపెట్టింది చాలక సిగ్గు విడిచి వైసిపి నేతలు ప్రకటనలు చేయడం వారికి చట్టం పట్ల ఉన్న ధోరణికి అర్థం పడుతుందన్నారు.

# నిడదవోలు నియోజకవర్గం రహదారుల మరమ్మతులకు రూ.261 లక్షలు మంజూరు



**నిడదవోలు, నవంబర్15 (ఆంధ్రపత్రిక):** నిడదవోలు నియోజకవర్గంలో రహదారుల మరమ్మతుల కొరకు మరియు అత్యవసర పనుల కొరకు రూ.261 లక్షలు రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని నిడదవోలు నియోజకవర్గం శాసనసభ్యులు మరియు రాష్ట్ర సాంస్కృతిక పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మరియు రోడ్లు మరియు భవనాలు శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ కృతజ్ఞతలు తెలియజేశారు త్వరలోనే రోడ్ల మరమ్మతులకు టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు మొదలు పెడతామని మంత్రి దుర్గేష్ కార్యాలయ వర్గాలు తెలిపాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనతి కాలంలోనే ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయిస్తూ నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిత్యం పాటుపడుతున్న మంత్రి దుర్గేష్ ను పలువురు అభినందిస్తున్నారు.

# ఇటికాయలపల్లిలో సహస్ర దీపోత్సవం



**గోకవరం, నవంబరు 15 (ఆంధ్రపత్రిక) :** గోకవరం మండలం ఇటికాయలపల్లి గ్రామంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకుని కొత్తపేట రామాలయం వద్ద సహస్ర దీపోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు సహకారంతో అంగరంగ వైభవంగా ఈకార్యక్రమం జరిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టిడిపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన




**నిడదవోలు, నవంబర్15 (ఆంధ్రపత్రిక) :** నిడదవోలు పట్టణంలో తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకొనుటకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారని అలాగే ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలో స్థానిక 2 మరియు 26 వార్డులలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొమ్మిన వెంకటేశ్వరరావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ధైర్యంతోను భవిష్యత్తుపై ఆశలతోనూ సుఖసం తోషాలతోనూ జీవిస్తున్నందువలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై ఆయన పరిపాలనపై నమ్మకంతో అన్ని వర్గాల ప్రజలు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.ఇది మంచి పరిణామమని వెంకటేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కమిటీ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ రాజమహేంద్రవరం పార్లమెంటరీ కమిటీ సభ్యులు లకంసాని అమ్మిరాజు పార్టీ సీనియర్ నాయకులు బైపే రాజేశ్వరరావు మాజీ కౌన్సిలర్ భాస్కరభట్ల రాజా రామ్మోహన్రాయ్ ఎస్.కె ఫాతిమా, కరీం గారపాటి సత్యనారాయణ ప్రత్తిపాటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అపోలోలో గుండె వ్యాధికి అరుదైన చికిత్స



**కాకినాడ, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** కాకినాడ అపోలో ఆసుపత్రి వైద్యులు నూతన వైద్య విధానానికి శ్రీకారం చుట్టారు. ఉభయ గోదావరి జిల్లాల్లో తొలిసారిగా టావి విధానంలో చికిత్స చేసి విజయవంతమయ్యారు. ఈ టావి చికిత్స విధానంపై తెలియజేసేందుకు శుక్రవారం స్థానికంగా విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వివరించారు. పిఠాపురం మండలం కందరాడ గ్రామానికి చెందిన 74 ఏళ్ల సేనాపతి రాఘవులుకి కొన్నేళ్ల క్రితం చికిత్స నిర్వహించారు. వారం రోజుల క్రితం అతనికి నడుస్తుంటే ఆయాసం రావడంతో వారి కుటుంబ సభ్యులకు చెప్పగా ఆసుపత్రికి చికిత్స కోసం చేర్చారు. అతనికి ఈనెల 11వ తేదీన పరీక్షలు నిర్వహించగా గుండె వాల్వుకు వెళ్లే నరానికి రక్తం సరఫరా లేదని వైద్యులు గ్రహించారు. ఉభయ గోదావరి జిల్లాలో టావి అనే నూతన విధానం ద్వారా గొట్టంతో గుండెకు వాల్వు పంపించే వైద్యాన్ని రాఘవులుకి నిర్వహించారు. కుట్టు కోత లేకుండా శస్త్ర చికిత్సను నిర్వహించినట్లు వైద్యులు చెప్పారు. రెండు రోజుల్లోనే రోగి రాఘవులు కోలుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శస్త్ర చికిత్స చేయించుకున్న రాఘవులు మాట్లాడుతూ తనకు ఎంతో కష్టతరమైన వైద్యాన్ని సులభతరంగా అందించి తనకు అపోలో వైద్యులు ప్రాణం పోసారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుండె సంబంధిత వైద్యులు వెంకటేశ్వరరావు, జి సార్జిత్ కిషన్, నాగేశ్వరరావు, ఎఓ ఐవి రమణ, మార్కెటింగ్ హెడ్ ఎన్ అంజిబాబు, అపోలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీగూడెంలో రుద్రకోటేశ్వర కార్తీక పౌర్ణమి శోభ..!



**వి.ఆర్.పురం,నవంబర్ 15 (ఆంధ్ర పత్రిక):** వి.ఆర్.పురం మండలం వడ్డీ గూడెం గ్రామంలో వందల సంవత్సరాల పురా తన శివాలయం రుద్రకోటే శ్వర స్వామి ఆలయం లో కార్తీక మాస పూజలు వైభవం గా జరు గుతున్నాయి. వీటిలో భాగంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం వేడుక జరిగింది. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులతో జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. మండలంలో అశే ష జన వాహిని ఈ వేడుకలో పాల్గొన్నారు.దేవాలయం లో కార్తీక దీపాల తో దేవాలయం ఆధ్యాత్మిక శోభతో వెలుగులు విరజిమ్మాయి. దేవదే వుని భక్తులు మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు ఆధ్వర్యంలో శ్రీ రుద్రాకోటేశ్వరస్వామి ని భజనలు పాటలతో అలరించారు.

## చెముడులంక సెంటర్ వద్ద జాతీయ రహదారిపై డివైడర్ ఏర్పాటు చేయండి



**ఆలమూరు, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** ఆలమూరు మండలం చెముడులంక సెంటర్ వద్ద 216వ నెంబరు జాతీయ రహదారిపై డివైడర్ (ఓపెన్) ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు, స్థానిక రైతులు కోరారు. చెముడులంక సెంటర్ వద్ద జాతీయ రహదారిపై ఇటీవల అనేక ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని గుర్తించిన హైవే అధికారులు ఆ మార్గాన్ని మూసివేయడానికి సంస్థ ఏజీఎం మూర్తి, ప్లాజా మేనేజర్ వెంకట్రావు, హైవే అధికారులు అక్కడికి చేరుకోవడంతో ఈ మార్గాన్ని మూయవద్దని డివైడర్ ఏర్పాటు చేయాలని ఆ గ్రామ సర్పంచ్ తమ్మన ఆధ్వర్యంలో స్థానిక రైతులు వినతిపత్రం అందజేశారు. గోదావరి లంక పరివాహక ప్రాంతంలో బడుగువానిలంక గ్రామం ఉందని, ఆ గ్రామ వాసులు ఈ మార్గం ద్వారా రావులపాలెం, రాజమండ్రికి వెళుతూ ఉంటారని, అలాగే లంకల్లో సుమారు 3 ఎకరాల పంట భూములు ఉన్నాయని చొప్పెల్ల, చెముడులంక, గాంధీనగరం, మడికి గ్రామాలకు చెందిన వందలాది మంది రైతులు, ప్రజలు ఈ మార్గం ద్వారానే రాకపోకలు సాగిస్తారని, ఈ మార్గాన్ని మూసివేస్తే లంక పొలాల్లోకి వెళ్లేందుకు రైతులు అనేక ఇబ్బందులకు గురవుతారని తమ్మన హైవే అధికారులకు వివరించారు. ఇప్పటికే పలుమార్లు జాతీయ రహదారుల ఉన్నతాధికారులకు వినతి పత్రాలు సమర్పించామని, వారు సానుకూలంగా స్పందించారని, వారి తదుపరి ఆదేశాలు వచ్చేవరకు ప్రజల సౌకర్యార్థం ఈ మార్గాన్ని మూయవద్దని కోరారు.

## శ్రీశ్రీశ్రీ భోగలింగేశ్వర దేవస్థానం ఛైర్మన్‌గా కాంద్రేగుల సత్యనారాయణ



**అనకాపల్లి, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** ప్రతిష్టాత్మకమైన పురాతన శివాలయాల్లో ఒకటైన శ్రీ బోగలింగేశ్వర ఆలయ చైర్మన్ గా టిడిపి సీనియర్ నాయకులు కాంద్రేగుల సత్యనారాయణ ( ఎస్ఎఫ్ఐ) నియమితుల య్యారు. ధర్మకర్తలుగా మల్ల సూరిబాబు.. పెంటకోట గణేష్ కుమార్.. మద్దాల నారాయణరావు... దూలం సత్యవతి.. రాపేటి నాగ సంతోష్ లను నియమించారు. కాంద్రేగుల సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ వస్తున్నారు.. మంచి వక్తగా పార్టీలోనే కాకుండా పట్టణంలో ఆయన సుపరిచితులు.. క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా ఇచ్చిన పనిని సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయనకు ఆయనే సాటి... ఇటీవల శాసనమండలి పట్టభద్రుల నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావు గెలుపునకు విశేష కృషి చేశారు.. గత సాధా రణకు ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థులు కొణతాల రామకృష్ణ ..పార్లమెంటు అభ్యర్థు లు సీఎం రమేష్ విజయానికి విశేష కృషి చేశారు.. అనకాపల్లి వర్తక సంఘం ప్రతిని ధులైన బుడేడ రాము కర్రీ సన్యాసినా యు డు టీం లీడర్లుగా ఉన్న బృందానికి ప్రధాన నాయకత్వం వహించి పట్టణంలో ఉన్న కూటమి నాయకుల ( తెలుగుదేశం జనసేన బిజెపి) సహకారంతో ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీకి మద్దతు కూడగట్టారు .పట్టణంలో సుమారు 24 పాత మున్సిపల్ వార్డులు ఉండగా అన్ని ప్రాంతాల్లో శ్రమించి రామకృష్ణ.. సీఎం రమేష్ విజయానికి ప్రధాన సూత్రధారి అయ్యారు. ..ఈ సందర్భంగా రామకృష్ణ కూడా సత్య నారాయణను స్టార్ క్యాంపెయినర్ గా అభివర్ణిం చారు.. ఆయన నియామకం అన్ని వర్గాల్లో హర్షాతిరేకాలను నింపింది ..బోగలింగేశ్వర ఆలయ పరిసర ప్రాంతాలకు చెందిన సత్యనారాయణకు ఆలయం పై సంపూర్ణ అవగాహన ఉండటం కలిసి వచ్చే అంశం.. ఎర్ర చంద్రకళ మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు మున్సిపల్. కోఆప్షన్స్ సభ్యు నిగా పనిచేశారు..

ఇతను గ్రీన్ క్లబ్ ప్రధాన వక్తగా ..ఎన్టీఆర్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులుగా.. ప్రస్తుతం అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.. స్థానిక సేవా సదనం అధ్యక్షులుగా గతంలో పనిచేశారు .ప్రజా సంఘాలకు ప్రజాసంఘాల నాయకులకు ఈయన సేవలు సుపరిచితమే.. తనను నియామకం చేయడం ద్వారా రామకృష్ణకి జనసేన నాయకులు రాంకీకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా సయ్యపురాజు సత్యనారాయణ రాజు



**అయినవిల్లి ,నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమించబడ్డ సయ్యపురాజు సత్యనారాయణ రాజు (పోతుకుర్రు సత్తిబాబు) కి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వర రావు, అయినవిల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చిట్టూరి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, క్రాప గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొబ్బిలి రాంబాబు.

# డిసెంబర్ 21న జీఎస్టీ కౌన్సిల్ సమావేశం..

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఆయా రాష్ట్రాల నుంచి వచ్చే సిఫార్సులను ఆర్థిక మంత్రిశాఖ స్వీకరించ నుంది. ఈ సమావేశానికి తెలుగు రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సహా ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరుకానున్నారు. ఇక కేంద్ర బడ్జెట్ ఫిబ్రవరి 1, 2025న ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. గత బడ్జెట్‌లో ఏపీకి భారీ ఆర్థిక సాయాన్ని కేంద్రం ప్రకటించింది. ఈసారి కూడా ఏదొక సాయం చేయొచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం ఎన్డీఏ కూటమిలో తెలుగు దేశం పార్టీ కీలక రోల్ పోషిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో మరొకసారి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాధాన్యత దక్కొచ్చని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. డిసెంబర్ 21న జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్‌తో పాటు పలు కీలక సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంది. ఆరోగ్యం, బీమాపై జీఎస్టీ మినహాయింపుపై నిర్ణయం తీసుకునే ఛాన్సుంది. అలాగే సాధార వస్తువులపై కూడా పన్ను రేట్ల హేతుబద్ధీకరణను పరిగణించవచ్చని తెలుస్తోంది. రాష్ట్ర మంత్రుల ప్యానెల్ నుంచి వచ్చే సిఫార్సుల ఆధారంగా రేట్లను 12 శాతం నుంచి 5 శాతం వరకు తగ్గించవచ్చని సమాచారం.గత బడ్జెట్‌లో బీహార్, ఏపీకే కేంద్రం ప్రాధాన్యత ఇచ్చిందంటూ ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. మిత్రులను మచ్చిక చేసుకునేందుకు మిగతా రాష్ట్రాలను పట్టించుకోలేదని పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. 2025లో ప్రకటించబోయే బడ్జెట్‌లోనైనా ఏవైనా మెరుపులు ఉంటాయేమో చూడాలి.

# నేటి నుంచి టెండర్లకు ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వం మూడు టెండర్లు పిలిచింది. శనివారం నుండి టెండర్లు దాఖలుచేసుకునే అవకాశం కల్పించారు. 30వ తేదీతో ఈప్రక్రియ ముగించనున్నారు. ప్రస్తుతం రాజధాని పరిధిలోని తుళ్లూరు మండల గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. అనం తవరం, నెక్కల్లు, శాఖమూరు, ఐనవోలు వంటి గ్రామాల్లో నీటి సమస్య మరీ తీవ్రంగా ఉంది. తాజా టెండర్ల ప్రతిపాదన ప్రకారం హరి శ్చంద్రాపురం వద్ద కృష్ణానదిలో చిన్నబావి నిర్మిం చి అక్కడ నుండి ఇన్‌టేక్ వెల్ ద్వారా ప్లాంటులోకి తీసుకుని శుభ్రం చేసి, గ్రామాలకు సరఫరా చేసే విధంగా ప్లాను రూపొందించారు. దీనిలో బోరు పాలెం, దొండపాడు, పిచ్చుకలపాలెం, అనంతవరం, ఐన వోలు, రాయపూడి, కొండమరాజుపాలెం గ్రామాల్లో నీటిసరఫరాకు రూ.5.02 కోట్లను కేటాయించారు. మందడం, వెలగపూడి, మల్కాపురం, నేలపాడు, నెక్కల్లు, తుళ్లూరు, శాఖమూరు గ్రామాలకు నీటి సరఫరా అవసరమైన పైపులైన్ల ఏర్పాటు సదుపాయాలకు రూ.5.73 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి, దానికి అనుగుణంగా టెండరు పిలిచారు. పెనుమాక, కృష్ణాయపాలెం, బేతపూడి, నిడమర్రు, కురగల్లు, నవులూరు, ఎర్రబాలెం, నీరుకొండ గ్రామాల నీటి సరఫరాకు రూ.3.41 కోట్లు అంచనాతో పైపులైన్లు వేయాలని నిర్ణయించారు. ఈ పనులు సజావుగా పూర్తయితే రాజధాని పరిధిలో అత్యంత కీలకమైన తాగునీటి సమస్య కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. దీనికోసం 45 కిలోమీటర్ల మెయిన్‌లైను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అలాగే, 24 చోట్ల ట్యాపింగ్ పాయింట్లు పెట్టేలా నీటి సరఫరా ప్రణాళిక రూపొందించారు. దీనికోసం 56 కిలోమీటర్లమేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్కు(పైపులైన్లు) వేయాల్సి ఉంటుందని నిర్ణయించారు. తంలో రూపొందించిన ప్లానులో వైకుంఠపురం రిజర్వాయర్‌లో ఒక ఇన్‌టేక్‌వెల్, పెనుమాక రెవెన్యూ పరిధిలో కరకట్ట దిగువన మరొక ఇన్‌టేక్ వెల్ నిర్మించాలని ప్రతిపాదించారు. వాటి నుండి ట్యాపింగ్ పాయింట్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రతిపాదించారు. 2030 నాటికి ప్రకాశం బ్యారేజీ నుండి 303 ఎంఎల్‌డి (4.94 టిఎంసి), వైకుంఠపురం రిజర్వాయర్ నుండి 503 ఎంఎల్‌డి (6.48 టిఎంసి)ల నీరు అందు బాటులో ఉంటుందని అంచనా వేసి దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించారు. అమరావతికి 2040 నాటికి 8.69 టిఎంసిలు, 2045 నాటికి 10.53 టిఎంసిలు, 2050 నాటికి 11.42 టిఎంసిల నీరు అవసరం ఉంటుందని గతంలో లెక్కగట్టారు.

# అయ్యప్ప భక్తులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

క్షేత్రానికి వెళ్లే భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసి నట్లు ఓ ప్రకటనలో తెలిపింది.తెలుగు రాష్ట్రాల్లోని వేర్వేరు ప్రాంతాలను కలుపుతూ 8 ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించింది. ఈ నెల 22, 29 తేదీల్లో మౌలాలి(హైదరాబాద్)–కొల్లాం, ఈనెల 24, డిసెంబర్ 1వ తేదీల్లో కొల్లాం– మౌలాలి, నవంబర్ 18, 25 తేదీల్లో మచిలీపట్నం–కొల్లాం, నవంబర్ 20, 27 తేదీల్లో కొల్లాం– మచిలీపట్నం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు దక్షిణమధ్య రైల్వే పేర్కొంది. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరింది.

# మహారాష్ట్ర ఎన్నికలు..

**అమరావతి,నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారం చివరి దశకు చేరింది. ప్రచార గడువు పద్దెనిమిదో తేదీన సాయంత్రం ముగియనుంది. సమయం ముగి యడంతో పెద్ద ఎత్తున సభలు, సమావేశాలు నిర్వహించడానికి బీజేపీ నేతలు ఏర్పాట్లు చేశారు. మరోమారు అక్కడ అధి కారం సాధించేందుకు బిజెపి తనముందున్న అన్ని అస్త్రాల ను వినియోగిస్తోంది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ తరపున ఎన్డీఏ నేతలు రంగంలోకి దిగుతున్నారు. చంద్రబాబుతో పాటు పవన్ కల్యాణ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు మహారాష్ట్ర వెళ్తున్నారు. శని, ఆదివారాల్లో పవన్ కల్యాణ్ నాందేడ్‌తో పాటు ఇతర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం చేయనున్నారు. మహారాష్ట్రలో తెలుగు వారు ఉన్న పలు ప్రాంతాల్లో పవన్ కల్యాణ్ ప్రచారం సాగనుంది. నాందెడ్‌లో తెలుగు మూలాలున్న ప్రజలు ఎక్కువగా ఉన్నారు. అందుకే వీరిని ఆకట్టుకునేందుకు పవన్ కల్యాణ్‌తో ప్రచారం చేయించాలని నిర్ణయించారు. పవన్ కల్యాణ్ నాందేడ్ ప్రాంతంలో మొత్తం మూడు బహిరంగసభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ వారి పర్యటన ఉంటుంది. పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రి సత్యకుమార్ కూడా ఈ ప్రచారంలో పాల్గొంటారు. నాందేడ్‌కు బీజేపీ తరపున ఎన్నికల ఇంచార్జ్‌గా ఏపీ బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ప్రచారం అంశాన్ని సోషల్ మీడియాలో ధృవీకరించారు. ఏపీ బీజేపీ ఉపా ధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి గత నెల రోజులుగా నాందేడ్‌లోనే బీజేపీ ఎన్నికల ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా బీజేపీ ముఖ్య నేతలు అంతా ఇప్పటికే ఒక విడత నాందేడ్‌లో ప్రచారం పూర్తి చేశారు. పవన్ కల్యాణ్, సత్యకుమార్ నాందేడ్ ప్రాంతంలో మూడు సభల్లో పాల్గొంటారు. ఇతర ప్రాంతాల్లోనూ విస్తృతంగా ప్రచారం చేస్తారు. పవన్, సత్యకు మార్ ప్రచారం వల్ల బీజేపీ విజయావకాశాలు మరింత మెరుగుపడి అభ్యర్థుల మెజార్టీలు భారీగా పెరుగుతాయని ఎన్నికల ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ప్రాంత అభివృద్ధి, అక్కడి ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని బీజేపీ కూటమి చేసిన కృషి ఇక్కడి ప్రజలు మరోసారి బీజేపీ కూటమిని ఆదరిస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. నాందేడ్ ఎన్నికల ఇంచార్జిగా బీజేపీ నాయకత్వం బాధ్యతలు అప్పగించిన తర్వాత నెల రోజులుగా అక్కడ ప్రచారాన్ని సమన్వయం చేసుకుంటున్నానని బీజేపీ విజయం ఎలాంటి డౌట్ లేదని ఆయన అంటున్నారు.

# కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ

(మొదటిపేజీ తరువాయి)

చర్చించినట్టు సమాచారం. నిర్మలా సీతారామన్‌తో భేటీ ముగిసిన తర్వాత విదేశాంగశాఖ మంత్రి జైశంకర్‌తో సీఎం సమావేశమయ్యారు.

# రాజధాని అమరావతిలో భూ కేటాయింపులు..

(మొదటిపేజీ తరువాయి)

సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ నిర్ణయం తీసుకోనుంది.మంత్రులు పయ్యావుల కేశవ్, నారా యణ, కొల్లు రవీంద్ర, కందుల దుర్గేశ్, టీజీ భరత్ సబ్ కమిటీలో సభ్యులుగా ఉన్నారు. గతంలో రాజధాని ప్రాంతంలో భూ కేటాయింపులు చేసిన సంస్థల ప్రస్తుత పరిస్థితిపై పరిశీలన చేయనున్నారు. కొత్తగా వచ్చే సంస్థలకు చేయాల్సిన కేటాయింపులు, ప్రపంచ స్థాయి సంస్థలను అమరావతికి తీసుకురా వడంపై కమిటీ చర్చించనుంది. గతంలో 120కి పైగా సంస్థలకు చంద్రబాబు ప్రభుత్వం భూ కేటాయింపులు చేసింది. ప్రస్తుతం రాజధానిలో మళ్లీ భవనాల నిర్మాణాన్ని పునః ప్రారంభిస్తామని 115కు పైగా సంస్థలు ప్రభుత్వాన్ని సంప్రదించాయి.

# ఇస్రోకు మద్దతు ఏదీ?

(మొదటిపేజీ తరువాయి)

మధ్య కాలంలో మన దేశ జీడీపీకి అంతరిక్ష రంగం నుంచి 60 బిలియన్ డాలర్లు సమకూరింది. జాతీయ రోదసి దినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ గురువారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, రోదసి రంగంలో 400కుపైగా ప్రైవేట్ కంపెనీలు ఉన్నాయి. వీటి వల్ల 6.3 బిలియన్ డాలర్ల రెవెన్యూ వస్తుండగా, 47 లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిం చాయి. ప్రపంచంలో అతి పెద్ద రోదసి ఆర్థిక వ్యవస్థల్లో మన దేశం ఎనిమిదో స్థానంలో ఉంది. 2024నాటికి మన దేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ విలువ సుమారు రూ.6,700 కోట్లు. ప్రపంచ అంత రిక్ష ఆర్థిక వ్యవస్థలో ఇది 2–3 శాతం కాగా, వచ్చే దశాబ్దానికి దీనిని 10 శాతానికి పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే నాసా బడ్జెట్ కన్నా ఇస్రో బడ్జెట్ 15 రెట్లు ఎక్కువ. ఇస్రోను స్థాపించి 55 ఏండ్లు అవుతున్నది. ఈ మొత్తం కాలంలో ఇస్రో పెట్టుబడులు నాసా ఒక ఏడాది బడ్జెట్ కన్నా తక్కువ. ఇస్రో ప్రస్తుత వార్షిక బడ్జెట్ సుమారు 1.6 బిలియన్ డాలర్లు కాగా, నాసా వార్షిక బడ్జెట్ 25 బిలియన్ డాలర్లు. ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఇటీవల కర్ణాటక విద్యార్థులతో మాట్లాడుతూ, అంతరిక్ష రంగంలో భాగస్వాములైన దేశాలతో ఆధిపత్యం కోసం పోరాడటం కన్నా దేశానికి సేవ చేయడంపైన మాత్రమే ఇస్రో దృష్టి సారించిందన్నారు.

# ఆదివాసీల సంస్కృతిని కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి గురైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు.



ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.

# గత పాలనలో ఎక్కువే విధ్వంసం

(మొదటిపేజీ తరువాయి)

పోస్టులు పెట్టారని దుయ్యబట్టారు. ఇదొక ఆర్గనైజ్డ్ క్రైమ్‌గా వర్ణించారు. వీరు మనుషులా.. జంతువులా? అంటూ ప్రశ్నించారు. సొంత పార్టీ నేతలపైనా కఠినంగా వ్యవహరిస్తామని సభ వేదికగా చెప్పారు. చట్టానికి పదును పెడతామన్నారు. ఇలాంటివాళ్లు రాష్ట్రంలో ఉండటానికి వీల్లేదన్నారు. ఆడబిడ్డల జోలికొచ్చినవారిని ఉక్కుపాదంతో వారిని అణిచివేస్తామన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని జగన్ ప్రభుత్వం సర్వనాశనం చేసిందన్నారు సీఎం చంద్రబాబు. అప్పటి ప్రభుత్వ జీవోలు, కాగ్ రిపోర్టులు సైతం బయట పెట్టలేదన్నారు. సింపుల్‌గా చెప్పాలంటే విభజన కంటే.. ఐదేళ్లలో నాశనం చేసిందే ఎక్కువన్నారు. శాసనసభలో బడ్జెట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని చెప్పినా వినలేదన్నారు ముఖ్యమంత్రి. అమరావతి గొప్ప నగరంగా తయారుకాకుండా అడ్డుకున్నారని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుని దెబ్బతీశారని, నదులు అనుసంధానం అయితే రాష్ట్రంలో కరువు అనేది ఉండదన్నారు. వచ్చిన పెట్టుబడులను వైసీపీ ప్రభుత్వం తరిమేసిందని ఆందోళన వ్యక్తం చేశారు సీఎం చంద్రబాబు. బడ్జెట్‌పై సభలో సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలపై తనదైన శైలిలో రిప్లై ఇచ్చారు. ఆస్తులు సృష్టి లేదు.. సంపద లేదన్నారు. దీనివల్ల ఆదాయం తగ్గి, ఖర్చులు పెరిగాయన్నారు. అప్పులు తెచ్చి ఆస్తులు తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. శాంతి భద్రతల విషయంలో ఏ మాత్రం రాజీ లేదన్నారు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలని భావిస్తే సహించేది లేదన్నారు. ప్రజలకు సెక్యూరిటీ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అసెంబ్లీకి నేతలు రాకపోవచ్చు.. ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అలాగే ప్రభుత్వం తీసుకొచ్చిన పాలసీల గురించి వివరించారు. కేంద్రం సహకారంతో అమరావతి, పోలవరం ప్రాజెక్టు పనులు మొదలవుతున్నాయని తెలిపారు. నదులు అనుసంధానం అయితే కరువు అనే మాట రాదన్నారు. దక్షిణాదిలో ఇదే ఫస్ట్ రాష్ట్రం అవుతుందన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడులు రప్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నామన్నారు సీఎం. తాను అన్నీ చేశామని చెప్పలేదన్న ముఖ్యమంత్రి, రాబోయే రోజుల్లో ఎలాంటి సమస్య ఉండదని పెట్టుబడుదారులకు భరోసా ఇచ్చామన్నారు. ఎప్పుడూ చూడని విధ్వంసం రాష్ట్రంలో చూశామని, వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు సీఎం చంద్రబాబు. అన్నింటినీ గాడిలో పెడుతున్నామని వెల్లడించారు. ఆర్థిక స్థితిని గాడిలో పెట్టేందుకు చేయాల్సిన పనులు వేగంగా చేస్తున్నామని తెలిపారు. ఇది కేవలం ప్రారంభం మాత్రమేనన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఇదొక బెస్ట్ బడ్జెట్ అని, ఇది కేవలం కేంద్రం ద్వారానే సాధ్యమైందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలగకుండా చేసుకుంటూ వెళ్తున్నామని తెలిపారు. ప్రజలు కూడా అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.మంచి ప్రభుత్వం– చెడు ప్రభుత్వం మధ్య తేడాను ప్రజలు గుర్తించాలన్నారు. సభ్యులు అన్నివిధాలుగా సహరిస్తున్నారని, సభ నిండుగా ఉందన్నారు. అలాగే డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజును చూస్తే.. కుర్చీ కూడా కళకళలాడుతోందని నవ్వుతూ అన్నారు ముఖ్యమంత్రి. ఇదే వాతావరణం నిత్యం ఉండాలన్నారు.

# ఢిల్లీలో క్షీణించిన వాయు నాణ్యత

**న్యూఢిల్లీ, నవంబరు 15 :** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది. వాయు నాణ్యత అత్యంత దారుణంగా క్షీణించింది. మూడవ రోజు వరుసగా సీవియర్ కేటగిరీ నమోదు చేసింది. ప్రపంచంలో అత్యంత కలుషితమైన రెండవ నగరంగా ఢిల్లీ నిలిచింది. ఢిల్లీలో ఇవాళ ఉదయం ఏడు గంటలకు ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 498గా నమోదు అయ్యింది. పాకిస్థాన్‌లోని లాహోర్‌లో ఎయిర్ క్వాలిటీ 770గా రికార్డు అయ్యింది. ఢిల్లీ లోని జహం గిర్‌పురి, బవానా, వాజిర్పూర్, రోహిణి, పంజాబీ బాగ్ ప్రాంతాల్లో అత్యధిక స్థాయిలో కాలుష్యం నమోదు అయ్యింది. ఢిల్లీలోని పాలమ్, సఫ్దార్‌జంగ్‌లో 500ఎం, 400ఎం విజిబులిటీ నమోదు అయ్యింది. ఆతిషి ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో ప్రకటన చేశారు.

# పతంజలికి యజమాని నేను కాదు..

(మొదటిపేజీ తరువాయి)

పతంజలి యోగపీఠ్‌లో సైక్లింగ్ చేస్తున్న ఆయన కంపెనీ యాజమాన్య హక్కులకు సంబంధించిన మొత్తం విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సామ్రాజ్యం మొత్తం దేశ ప్రజలదేనని, వారే లబ్ధిదారులని అన్నారు. పతంజలి ఆస్తులపై కూడా కొందరికి చెడు చూపు ఉందన్నారు. స్వదేశీ కంపెనీ ప్రయాణం గురించి.. దాని సామ్రాజ్యం గురించి కూడా వివరించారు.లక్షల కోట్ల విలువైన ఈ పతంజలి సామ్రాజ్యం మొత్తం, ఇంత పెద్ద ఆచారం ఎలా వచ్చిందో, దాని యజమాని ఎవరు అని ప్రజల దృష్టిలో ఉందని రామ్‌దేవ్ అన్నారు. నిరామయం, యోగా గ్రామ్, పతంజలి యోగపీఠ్, పతంజలి గురుకులం, పతంజలి వెల్‌నెస్, యూనివర్సిటీ మొదలైన వందలాది సేవా సంస్థలను తాము నడుపుతున్నట్లు గుర్తుచేశారు. ఈ పనులతో పాటు, తాము ఈ ప్రచారాన్ని చాలా దూరం తీసుకెళ్లామని చెప్పారు. నేడు మనం దేశం మొత్తం మీద 100కి పైగా పెద్ద సంస్థలను స్థాపించినట్లు తెలిపారు. క్యాపిటల్ మార్కెట్‌లో దీని మొత్తం వాల్యుయేషన్ రూ. లక్ష కోట్ల కంటే ఎక్కువ ఉంటుందని వెల్లడించారు.మన యోగా గురువు సోదర సోదరీమణులు లక్షకు పైగా చోట్ల యోగాను ముందుకు తీసుకెళ్తున్నారని బాబా రామ్‌దేవ్ అన్నారు. ఇందులో ఇక్కడ కనీసం 10 లక్షల మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. జిల్లా స్థాయిలో 20–25 లక్షల మందికి శిక్షణ ఇచ్చామన్నారు. నేడు కనీసం 25 లక్షలకు పైగా సీనియర్ యోగా ఉపాధ్యాయులు తమతో కలిసి సేవ చేస్తున్నారన్నారు. విద్యా బానిసత్వం, ఆర్థిక సైద్ధాంతిక బానిసత్వం నుంచి విముక్తి పొందడానికి తాము ఎన్నో ప్రయత్నాలు చేసినట్లు చెప్పుకొచ్చారు. లక్షల కోట్ల విలువైన ఈ సామ్రాజ్యం ఉద్భవించడానికి చాలా ప్రయత్నాలు జరిగాయన్నారు. పతంజలికి తాను లేదా ఆచార్య బాలకృష్ణ ఓనర్ అన్న మాటలను మరోసారి రామ్‌దేవ్ ఖండించారు. పతంజలి సామ్రాజ్యం గురించి సవివరమైన సమాచారం ఇస్తూ.. 'స్వామి రామ్‌దేవ్ దాని యజమాని కాదు.. ఆచార్య బాలకృష్ణ యజమాని కాదు.. దాని యజమాని మొత్తం దేశం, దాని ప్రజలు. ఈరోజు మనం చేసిన ఆరోగ్యం, విద్య, పేదరికం, ప్రకృతి, పరిశోధన, దానధర్మాలు, లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి చేసిన కృషిని మొత్తం బేరీజు వేసుకుంటే ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలన్నదే ఏకైక లక్ష్యం. దీని నిర్వహణ వ్యయం రూ.200 కోట్లు.' అని చెప్పారు.

# రైతులను ఆదుకుంటాం

**న్యూఢిల్లీ,నవంబరు 15 :** మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. అన్ని వర్గాల వారికి ఉపయోగపడేలా పథకాలు రచిస్తూ ముందుకు వెళుతోంది. ఆ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ సైతం మహారాష్ట్ర ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ మహారాష్ట్ర రైతులతో వీడియో కాల్ మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ బాధలను రాహుల్ గాంధీకి చెప్పుకుని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రాహుల్ ఎన్నికల్లో గెలిపిస్తే పలు హామీలు అమలు చేస్తామని వారికి చెప్పారు. వచ్చే డబ్బులతో తమ బిడ్డలను ఏం చదివిస్తామో.. ఏం తిండి పెడతామో అర్థం కావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహారాష్ట్ర రైతుల కోసం మహావికాస్ అఘాడీ కూటమి చారిత్రాత్మక అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. సోయాబీన్ కు క్వింటాలుకు రూ.7000 ఎంఎస్ ప్లస్ బోనస్ ఇస్తామని చెప్పారు. ఉల్లికి కూడా సరైన మద్దతు ధర నిర్ణయించేందుకు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా పత్తికి కూడా మద్దతు ధర ఇచ్చి ఆ రైతులను సైతం ఆదుకుంటామని చెప్పారు. గత మూడు ఎన్నికలలో సోయాబీన్ కు రూ.6వేల రూపాయలు ఎంఎస్పీ ఇస్తామని బీజేపీ వాగ్దానం చేసిందని చెప్పారు. కానీ నేటికీ రైతులు తమ రక్తం, చెమటతో పండించిన సోయాబీన్ కు రూ.3వేల నుండి రూ.4వేల రూపాయలకు అమ్ముతున్నారని చెప్పారు.

# ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కార్తీక పౌర్ణమి

(మొదటిపేజీ తరువాయి)

నదీతీరాల్లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు తీర్చుకున్నారు. వేకవ జామునే నదీతీర ప్రాం తాల్లో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. అటు శైవాలయాలు, ఇటు వైష్ణవాలయాలు కిటకిటలాడాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆధ్యాత్మిక శోభన సంతరించుకుంది, తెల్లవారుజాము నుంచే గోదావరి స్నానాలకు, శివాలయాలకు పోటెత్తారు భక్తులు. రాజమండ్రి పుష్కర్ ఘాట్ వద్ద గోదావరి పుణ్యస్నానా కోసం జల్లు స్నానాలను ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కార్తీక శుద్ధ పౌర్ణమి లేదా కార్తీక పున్నమి గా పిలవబడే కార్తీకమాసంలో శుక్లపక్షంలో పున్నమి తిథి దీపావళి పండగ వెళ్ళిన 15వ రోజు వస్తుంది. హిందువులు అత్యంత పరమ పవిత్రమైన కార్తీక మాసంలోని పౌర్ణమి తిథి కావడంతో శివాలయాలకు , శైవ వక్షేత్రాలైన ద్రాక్షారా మం, సామర్లకోట, పిఠాపురం పాదగయ, కోనసీమలో పలు పుణ్యక్షేత్రాలకు చేరుకుని పెద్ద ఎత్తున దీపాలు వెలిగించారు, మహాభారత కథనాన్ని అనుసరించి కార్తీకేయుడు తార కరుని సంహరించిన రోజునే కార్తీక పౌర్ణంగా పిలుస్తారని పురాణాలు చెబుతున్నాయి. మహాశివరాత్రి తర్వాత శివుడికి అత్యంత ప్రీతికరమైన రోజుగా కార్తీకమాసం అంటారు. కార్తీక పౌర్ణమి రోజున చేసే నదీ స్నానం దీప దానం, శివాయల దర్శనం, విశేష పూజలు చేస్తే ఎంతో పుణ్యం ఫలమని నమ్మకం. ఈ నెల అంతా కార్తీక మహా పురాణాన్ని పారా యణం చేస్తారు. దేవాలయాలో కార్తీక పురాణ శ్రవణం ఏర్పాటు చేస్తే ఎంతో పుణ్యఫలం అని బ్రాహ్మణులు చెబుతున్నారు, వెయ్యిళ్ల రాక్షసుల పాలన అంతరించిన సందర్భంగా మహాశివుడు తాండవం చేశాడని పురాణాలు కూడా చెబుతున్నాయి. అందుకే కార్తీక పౌర్ణమి రోజు గోదావరి స్నానం నదీ స్నానమాచరించి శివుడికి ప్రత్యేక పూజలు చేయడానికి ఆలయాలకు క్యూ కట్టారు భక్తులు. శివాలయంలో 365 ఒత్తులతో కూడిన దీపాన్ని వెలిగిస్తే పుణ్యఫలం దక్కుతుందని నమ్మకం. దీంతో గోదావరి జిల్లాల్లోని ఆధ్యాత్మిక కేంద్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇకపోతే విజయవాడ కృష్ణాఘాట్, విశాఖ బీచ్, శ్రీశైలం,శ్రీకాళహస్తి, తిరుపతిల్లో లక్షవల్లుతు వెలగించారు. స్వామికి అభిషేకాలు చేయించారు. కాళేశ్వరం, ధర్మపురి, బాసర గోదావరి తీరాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయమే భక్తులు నదీస్నానాలు ఆచరించి పూజలు చేశారు. ఉసిరి దీపాలను వెలగించారు. అమరావతిలో కృష్ణమ్మ చెంత మహిళలు తెప్పలు వదిలారు. సూర్యలంక, చీరాల, చినగంజాం, పెదగంజాం సముద్ర తీరాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు స్నానమాచ రించారు. దక్షిణ కాశీగా పేరొందిన శ్రీశైలంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్రాక్షారామం, కోటప్పకొండ, శ్రీకాళహస్తి, మహానంది తదితర పుణ్యక్షేత్రాల్లో భక్తుల రద్దీ నెలకొంది.

# వివాహిత ఆత్మహత్య..

## అనాథలైన ఇద్దరు చిన్నారులు..



**బంటుమిల్లి,నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** మద్యం ఒక కుటుంబాన్ని వీధిన పడేసిన సంఘటన బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి గ్రామంలో జరిగింది. వివరాల్లోకెళ్తే, పెదతుమ్మిడి గ్రామా నికి చెందిన మేక నరేష్ తో, గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామానికి చెందిన గీత సంపూర్ణ (22)కు ఐదు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు పాపకు మూడు సంవత్సరాలు, బాబుకు సంవత్సరం వయసు. అయితే మేక నరేష్ స్థానికంగా ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తూ మద్యానికి బానిసై భార్యను వేధిస్తూ ఉండడంతో మనస్థాపానికి గురైన భార్య గీత సంపూర్ణ ది 13.11.2024వ తేదీ రాత్రి 12 గంటల సమయంలో పెదతుమ్మిడిలోని ఇంటిలో ఉరివేసుకునగా, చికిత్స నిమిత్తం విజయవాడ గవర్నమెంట్ హాస్పటల్ నందు జాయిన్ చేసినట్లు, అక్కడ చికిత్స పొందుతూ గీతా సంపూర్ణ చనిపోగా, ఆమెను భర్త, అత్త, మామ, మరిది వేధింపుల వలన ఉరివేసుకుని చనిపోయినట్లు ఆమె తల్లి కాగిత గాయత్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంటుమిల్లి ఎస్ఐ ఏ గణేష్ కుమార్ కేసు నమోదు చేయగా, పెదన సీఐ నాగేంద్రప్రసాద్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. బంటుమిల్లి ఎమ్మార్వో శవ పంచనామా నిర్వహించారు. ఏది ఏమైనా మద్యం ఒక కుటుంబాన్ని బలి తీసుకుంది. తల్లి చనిపోగా, తండ్రి మీద కేసు నమోదు అవ్వగా ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి...

# భారత స్వాతంత్ర సాధనలో గిరిజనుల పాత్ర ప్రశంసనీయం



**మైలవరం, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** భారత దేశ స్వాతంత్ర సాధనలో గిరిజనుల పాత్ర ప్రశంసనీయమని మైలవరం తాసిల్దార్ జి బాల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. భారత ప్రభుత్వ గిరిజన మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా 151 జయంతినీ పురస్కరించుకొని భారత గిరిజన దినోత్సవం (జన జాతీయ దివాస్) ను స్థానిక శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తాసిల్దార్ మాట్లాడుతూ గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు నేటి తరాలకు ఆదర్శప్రాయంగా ఉన్నాయ న్నారు. ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న గిరిజనులు మంచి విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థితిని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలలో రాణించిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు గిరిజన సాంప్రదాయకరమైన లంబాడి, గోండు వస్త్రధారణలతో నృత్య ప్రదర్శనలు గావించి అలరింపజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వుడతా లక్ష్మీనారాయణ శ్రీ భగవాన్ బిర్సా మొండా వేషధారణ తో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను యాజమాన్యం, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. గత 26 సంవత్సరాలుగా ఈ పాఠశాలలో పనిచేస్తున్న షేక్ సైదాబీ నీ తాసిల్దారు బాలకృష్ణారెడ్డి, యాజమాన్యం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి రాధాకుమారి, స్థానిక రెవెన్యూ సిబ్బంది, పుర ప్రముఖులు పాల్గొన్నారు.




కార్తీక పౌర్ణమి సందర్భంగా కృష్ణా నది ఒడ్డున ఉన్న దుర్గాఘాట్‌లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు...




ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్




గిరిజన స్వాభిమాన్ ఉత్సవాలు-2024లో భాగంగా విజయవాడలో సంబరాలు చేస్తున్న గిరిజనులు...





- కార్తీక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్
- కాలినడకన వెళ్లి గండాల నరసింహస్వామి దర్శించుకున్న మంత్రి
- మొక్కులు తీర్చుకుని గండ దీపం వెలిగించిన మంత్రి లోకేష్

# కోటి దీపోత్సవంలో... జ్యోతి ప్రజ్వలన



**మంగళగిరి, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** కార్తీక పౌర్ణమి వేడుకల్లో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సందడి చేశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంగళగిరిలోని దిగువన ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఉత్తర గాలి గోపురం వద్ద ఓంశ్రీ మణి ద్వీపం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కోటిదీపోత్సవంలో పాల్గొని అఖండ కోటి దీపం వెలిగించారు. ముందుగా కోటిదీపోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి పండితులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి నారా లోకేష్ పానకాల లక్ష్మీనరసింహ ఆలయానికి చేరుకుని అక్కడి నుంచి మెట్లమార్గంలో కాలినడకన వెళ్లి కొండ శిఖరాగ్రాన కొలువై ఉన్న గండాలయ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. మొక్కులు



తీర్చుకుని గండ దీపాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. గండాలయ స్వామి కొండకు మంత్రి నారా లోకేష్ రాకను పురస్కరించుకుని పెద్దఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటనలో భాగంగా శుక్రవారం స్వాగతం పలికిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి..

# సంక్రాంతికి డాకు మహారాజ్



- గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ 'ఎన్‌బికె109' సినిమా టైటిల్, టీజర్ విడుదల
- చిత్రానికి 'డాకు మహారాజ్' టైటిల్
- సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న సినిమా విడుదల

**విజయవాడ,నవంబరు 15(ఆంధ్రపత్రిక):** నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఎన్‌బికె109'. హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న 109వ చిత్రమిది. తన నటవిశ్వరూపంతో ఐదు దశాబ్దాలుగా ప్రేక్షకులను అలరిస్తున్న బాలకృష్ణ, మరో అద్భుతమైన చిత్రంతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. అందరూ ఎంతగానో ఎదుచూస్తున్న ఈ చిత్ర టైటిల్ టీజర్ విడుదలైంది. కార్తీక పూర్ణిమ శుభ సందర్భంగా చిత్ర టైటిల్‌ని ప్రకటించడంతో పాటు, టీజర్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఈ సినిమాకి 'డాకు మహారాజ్' అనే శక్తివంతమైన టైటిల్‌ను పెట్టారు. శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని ఏఎంబీ మాల్‌లో 'ఎన్‌బికె109' టీజర్ విడుదల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు దర్శకుడు బాబీ కొల్లి, నిర్మాత సూర్యదేవర నాగవంశీ, సంగీత దర్శకుడు ఎస్.తమన్ హాజరయ్యారు. 96 సెకన్ల నిడివితో రూపొందిన 'డాకు మహారాజ్' టీజర్, టైటిల్‌కి తగ్గట్టుగానే అద్భుతంగా ఉంది. "ఈ కథ రాజ్యం లేకుండా యుద్ధం చేసిన ఒక రాజుది, గండ్ర గొడ్డలి పట్టిన యమధర్మ రాజుది, మరణాన్ని వణికించిన మహారాజుది" అంటూ 'డాకు మహారాజ్'గా బాలకృష్ణను పరిచయం చేసిన తీరు అదిరిపోయింది.తమన్ నేపథ్య సంగీతం టీజర్ ని మరోస్థాయికి తీసుకెళ్లింది. మొత్తానికి టీజర్ చూస్తుంటే, బాలకృష్ణతో కలిసి దర్శకుడు బాబీ థియేటర్ల లో ప్రేక్షకులను సరికొత్త అనుభూతిని అందించే భారీ యాక్షన్ ఎంటర్టైనర్ ను అందించడబోతున్నారని అర్థమవుతోంది. టీజర్ విడుదల కార్యక్రమంలో దర్శకుడు బాబీ కొల్లి మాట్లాడుతూ, " టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. మీరు చూసిన టీజర్‌లో డూపులు లేవు, డూప్లికేట్‌లు లేవు. బాలకృష్ణ గారే అన్నీ నిజంగా చేశారు. గుర్రం ఎక్కింది ఆయనే, నడిపింది ఆయనే, యుద్ధానికి వచ్చేది కూడా ఆయనే. మీరు చూసినవన్నీ ఒరిజినల్ షాట్స్. తమన్ గారు అద్భుతమైన సంగీతం అందించారు. నేనైనా, నాగవంశీ గారైనా దీనిని ఎప్పుడూ సాధారణ సినిమాలా చూడలేదు. బాలయ్య గారు సృష్టిస్తున్న రికార్డులను దృష్టిలో పెట్టుకొని, కేవలం మాస్ లోనే కాకుండా అన్ని వర్గాలలో ఆయనకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని, ఎప్పుడూ చూడని కొత్త బాలకృష్ణని చూపించాలని, సినిమా మొదటి నుంచి ఎంతో శ్రద్ధతో పని చేస్తూ వచ్చాము. యుద్ధం గట్టిగా ఉండబోతుంది" అన్నారు. నిర్మాత సూర్యదే వర నాగవంశీ మాట్లాడుతూ, "బాలకృష్ణని చాలా కొత్తగా చూపించాలని నేను, దర్శకుడు బాబీ ముందు నుంచి అనుకుంటున్నాం. టీజర్‌లో మీరు చూసింది చాలా చిన్నది. సినిమాలో ఇలాంటివి ఎన్నో ఉన్నాయి అన్నారు. దర్శకుడు ఎస్. తమన్ మాట్లాడుతూ, "బాబీ చాలా గొప్ప సినిమా తీశారు. బాలయ్య తో ఇది నా ఐదవ సినిమా. ఆయనతో పని చేయడం సంతోషంగా ఉంది. సినిమా ఏదైతే కోరుకుంటుందో, దానికి తగ్గట్టుగా సంగీతం అందిస్తున్నాను. ఈ సినిమా అద్భుతంగా ఉంటుంది." అన్నారు. 'డాకు మహారాజ్' చిత్రం సంక్రాంతి కానుకగా 2025, జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ప్రముఖ బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రముఖ ఛాయాగ్రాహకుడు విజయ్ కార్తీక్ కన్నన్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కళా దర్శకుడిగా అవినాష్ కొల్లా, ఎడిటర్‌గా నిరంజన్ దేవరమానే వ్యవహరిస్తున్నారు.

## శ్రీవారికి 15 ఎలక్ట్రిక్ ద్విచక్ర

# వాహనాలు విరాళం




**తిరుమల, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** తిరుమల శ్రీవారికి హైదరాబాద్‌కు చెందిన పెరల్ మినిరల్స్ అండ్ మైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సి.వెంకట నాగరాజ శుక్రవారం 15 టీవీఎస్ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను విరాళంగా అందించారు.ముందుగా అలయం వద్ద ఈ వాహనాలకు జరిగిన పూజలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్ వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం దాత వారికి వాహనాల తాళాలను అందజేశారు. ఈ వాహనాల ధర దాదాపు రూ.22 లక్షలు అని దాత తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో లోకనాథం, వీజీవో సురేంద్ర, తిరుమల డీఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో

# ఆయుధపూజ



**తిరుమల, నవంబర్ 15 (ఆంధ్రపత్రిక):** తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం కాంప్లెక్స్‌లో శుక్రవారం ఆయుధ పూజ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి పాల్గొన్నారు. ముందుగా వేద మంత్రోచ్ఛారణ మధ్య శ్రీ పద్మావతి, శ్రీ వేంకటేశ్వరుని చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాల తయారీకి వినియోగించే యంత్రాలు, పాత్రలకు పూజలు చేశారు. అనంతరం అన్నదానం సిబ్బందిని అడిషనల్ ఈవో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు రాజేంద్ర, ఆశాజ్యోతి, క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శాస్త్రి, ఇతర కార్యాలయ సిబ్బంది, క్యాటరింగ్ సిబ్బంది, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

# గత ఐదేళ్లలో అరాచక పాలన



## ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

**అమరావతి, నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** నేరస్తులు అధికారంలోకి వస్తే ఏలా పాలన ఉంటుందో గత పాలనలో చూశామని ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. దురదృష్టవశాత్తు 2019లో నేరస్తులు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసిందని విమర్శించారు.నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశామని పేర్కొన్నారు. క్రిమినల్స్ మైంట్‌సెట్‌తో ఉన్న వ్యక్తులు అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి గౌరవం ఇవ్వరని విమర్శించారు. సొంతపార్టీ ఎంపీని కూడా దారుణంగా హింసించిన చరిత్ర గత పాలకులదని అన్నారు.

## సూపర్ స్టార్ కృష్ణ 2వ వర్ధంతి సందర్భంగా

# సేవా కార్యక్రమాలు

## వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ



**గవర్నర్‌పేట, నవంబరు 15 (ఆంధ్రపత్రిక):** ఐదు దశాబ్దాల సినీ జీవితంలో నటుడు, నిర్మాత, దర్శకుడు, రచయితగా వెలుగొందిన సూపర్ స్టార్, నటశేఖర కృష్ణ రెండవ వర్ధంతి కార్యక్రమాన్ని నగర వ్యాప్తంగా కృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆలిండియా సూపర్ స్టార్ కృష్ణ, మహేష్‌బాబు ఫ్యాన్స్ రాష్ట్ర అద్యక్షుడు కె.సుధాస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీషిర్డినాగసాయిబాబా, నాగమానసాదేవి మందిరంలో అభిమానులు వృద్ధులు, మహిళలకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. బాబా మందిరంలో అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుధాస్వామి నేతృత్వంలో అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో కృష్ణ ఫ్యాన్స్ సభ్యులు కె.విజయ్, శ్రీరాజ్, నర్రా జగన్మోహనరావు, బాబూరావు, టైలర్, ధనుంజయ్, అనీల్, ప్రేమ్, పండు, అన్నమయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com